# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 8 మే 2024

సంపుటి: 14, సంచిక: 33, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రాష్ట్రంలో ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం

**ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన భారీ వర్షం**

**కరీంనగర్‌లో భారీ వర్షంతో రాహుల్ సభ రద్దు**

**హైదరాబాద్‌లో ఈదురుగాలులతో కూడిన వర్షం**



**హైదరాబాద్/కరీంనగర్,మే7(నిఘా న్యూస్):** గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. తెలంగాణలోని పలు జిల్లాలో మంగళ వారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్ మిగతా2లో..

## రైతుభరోసా విడుదలపై ఇసి ఆంక్షలు

**ఎన్నికలయ్యాకే విడుదల చేయాలని వెల్లడి**




**హైదరాబాద్,మే7(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు భరోసా నిధుల విడుదలపై ఎన్నికల మిగతా2లో..

# కేజ్రీవాల్‌కు బెయిల్... ఎందుకు ఇవ్వకూడదు

## ఆయన ఎప్పుడూ నేరాలు చేసే వ్యక్తి కాదని సుప్రీం వ్యాఖ్య



- కేజ్రీని ప్రజలు ఎన్నికున్న ముఖ్యమంత్రి అన్న సుప్రీం
- ఆరు నెలల క్రితం విచారణకు వస్తే అరెస్టు దాకా వచ్చేది కాదు
- సిఎంగా బాధ్యతలు నిర్వహించరాదని సూచన
- కేజ్రీవాల్‌కి షరతులతో కూడిన బెయిల్ ఇవ్వొచ్చు
- నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలందరికీ బెయిల్ ఇస్తారా
- బెయిల్ ఇవ్వరాదంటూ ఇడి వాదన




**న్యూఢిల్లీ మే 7(నిఘా న్యూస్):** లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్ అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు బెయిల్ ఎందుకు ఇవ్వకూడదని ఈడీని ప్రశ్నించింది. ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరంఉందని అభిప్రాయపడింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. ఈడీ తరపున న్యాయవాది తుషార్ మెహతా, కేజ్రివాల్ తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి వస్తాయని అభిప్రాయపడింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకుల పట్ల భిన్నంగా వ్యవహరించడం తమకు ఇష్టం లేదని తెలిపింది. అయితే బెయిల్ మంజూరు చేస్తే సీఎంగా కేజ్రీవాల్ అధికారిక బాధ్యతలు నిర్వర్తించ వద్దని మిగతా2లో..



## రేపిస్ట్ రేవణ్ణను... దేశం దాటించిన ప్రభుత్వం

**నన్ను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం**

**కోర్టు హాలు వద్ద ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ మే 7(నిఘా న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కోర్టుకు హాజరైన ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కోర్టు హాల్ నుంచి బయటకు వెళ్తూ ప్రజ్వల్ రేవన్న అంశంపై స్పందించారు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ లాంటి వారిని విడిచిపెట్టి దేశం దాటించి తనలాంటి వాళ్లను అరెస్ట్ చేశారంటూ కేంద్ర ప్రభుత్వంపై కవిత ఫైర్ అయ్యారు. ఇది అన్యాయమైన చర్య అని, దీన్ని ప్రజలందరూ మిగతా2లో..

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

- అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ
- ఓటు హక్కు వినియోగించుకున్న అమిత్ షా
- భార్యతో కలసి ఓటేసిన గౌతమ్ ఆదానీ

02



## పథకాలు ఆపగలరు కానీ.. మా విజయాన్ని ఆపలేరు

**ఢిల్లీ బాబులతో కలసి సంక్షేమ పథకాలకు మోకాలడ్డు**

- ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టి..పేదలకు అన్యాయం చేస్తున్న బాబు
- జూన్ 4న మళ్లీ మీ బిడ్డ గెలుస్తాడు...విశాఖలోనే ప్రమాణం చేస్తాడు
- ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్ ఉద్ఘాటన



*శ్రీకాకుళం,మే7(నిఘా న్యూస్):* సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విస్తరన పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో కొత్తగా 4 మెడికల్ కాలేజీలు కడుతున్నామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో సెల్‌ఫోన్ కనెక్టివిటీ పెంచామని అన్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా మిగతా2లో..

## పార్లమెంట్ ఎన్నికల్లోనూ కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి

**అధికారం పోయినా కెసిఆర్‌లో మార్పు రాలేదు**

**కడియం కావ్యకు మద్దతుగా రేవంత్ ప్రచారం**



*హనుమకొండ,మే7(నిఘా న్యూస్):* రాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే తరహాలో మరోమారు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓటమి తర్వాత అయినా కేసీఆర్‌లో మార్పు వస్తుందని, రైతులకు క్షమాపణ చెప్పి ఓట్లు అడుగుతారని ఆశించామని అన్నారు. కానీ, ఆయనలో మార్పు రాలేదు సరికదా.. ఈ ప్రభుత్వం పడిపోతుందని అంటున్నారని మండిపడ్డారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా హనుమకొండలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సీఎం మిగతా2లో..

## ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం

**కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజలకు రక్షణ**

- రిజర్వేషన్ల రద్దు కుట్రను ఎస్సీఎస్టీలు అడ్డుకోవాలి
- కాంగ్రెస్‌కు ఓటేసి బిజెపి కుట్రలకు అడ్డుకట్ట వేయాలి
- బిజెపి ముసుగేసుకున్న కెసిఆర్‌తో లాభం లేదు
- మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క హెచ్చరిక




**హైదరాబాద్,మే7(నిఘా న్యూస్):** రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు భాజపా యత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రిజర్వేషన్లను తొలగించేందుకే 400 సీట్లు కోరుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటూ వచ్చారని వివరించారు. దాని ద్వారానే దళితులు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో సంపద, వనరులు, అధికారం కొద్దిమంది చేతుల్లోనే నలిగిపోతోంది. జనాభా దామాషా ప్రకారం ప్రజలు వనరులు పొందలేకపోతున్నారు. దాని ప్రకారం వనరులను మేం సమానంగా పంచుతాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతాం అని వివరించారు. అవసరమైతే రిజర్వేషన్ల శాంత పెంచే ప్రయత్నం చేస్తామని మిగతా2లో..

## పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం

**అక్రమాలను కక్కించి సొమ్ము ప్రజలకు పంచుతాం**

**పుంగనూరు ప్రజాగళంలో చంద్రబాబు ఘాటు విమర్శలు**



**చిత్తూరు,మే7(నిఘా న్యూస్):** పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. మంత్రి పెద్దిరెడ్డి మిగతా2లో..



## తమ్ముడిని గెలిపించండని చిరంజీవి సందేశం

**తనకంటే జనం గురించే పవన్ ఎక్కువ ఆలోచిస్తారు**

**సొంత డబ్బులతో ఎన్నో సేవా కార్యక్రమాలు** 02

## బిజెపికి 400 వస్తే... లీటర్ పెట్రోల్ 400 అవుతుంది

**కేంద్రంలో బిజెపి వస్తే హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం అవుతుంది**

- ఒక్క రూపాయి అభివృద్ధి చేయని కిషన్ రెడ్డిని ఓడించండి
- అంబర్ పేట రోడ్డు షోలో కేటీఆర్



**అంబర్ మే 7 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంబర్ పేట్ నియోజకవర్గంలోని తిలక్ నగర్ లో జరిగిన రోడ్ షో పాల్గొన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ రోడ్ షోలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలంగాణ కోసం పేగులు తెగదాకా కొట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఒక దిక్కైతే , కుర్ కురే బీజేపీ పార్టీ ఒక దిక్కు, కిరికిరి కాంగ్రెస్ పార్టీ ఇంకో దిక్కుగా ఉన్నాయన్నారు.లోక్ సభ ఎన్నికల్లో కురే పార్టీకి...కిరికిరి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్ల విజ్ఞప్తి చేశారు. జూన్ 2 తర్వాత బీజేపోళ్లు కచ్చితంగా హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని, హైదరాబాద్ మిగతా2లో..

## అవినాశ్ అమాయకుడంటే నమ్మాలా

- హత్య చేసిన రక్తం చేతులే చెబుతున్నాయి
- కమలాపురం ప్రచారంలో షర్మిల వ్యాఖ్య
- మేనమామ తీరుపైనా షర్మిల విమర్శలు
- పదేళ్లుగా ప్రజలను మోసం చేశారని ఆగ్రహం



*కడప,మే7(నిఘా న్యూస్):* వివేకా హత్య కేసులో సాక్ష్యాలు తుడిచేస్తుంటే ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు మౌనం వహించారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ మిగతా2లో..

## రేపిస్ట్ రేవణ్ణను... దేశం దాటించిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

గమనించాలని అన్నారు. వాస్తవానికి లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత కస్టడీ మంగళవారంతో ముగిసింది. దీంతో తీహార్ జైలు అధికారులు ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం. కవితకు మే 14వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడగించింది. ఇదిలాఉంటే.. వారం రోజుల్లోగా కవితపై చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.

## అవినాశ్ అమాయకుడంటే నమ్మాలా



(మొదటిపేజీ తరువాయి)

షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా కమలాపురంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. వివేకా హత్య జరిగిన రోజు ఎవరు చంపారో మాకు కూడా తెలియదు. సీబీఐ సాక్ష్యాలు, ఆధారాలను సేకరించాకే అవినాష్ హస్తం ఉందని తెలిసింది. ఆయన ఎవరెవరితో మాట్లాడారో ఫోన్ రికార్డులు స్పష్టం చేశాయి. అవినాష్ అమాయకుడని సీఎం జగన్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చెబుతున్నారు. వాళ్లను అమాయకులంటే ఎవరైనా నమ్ముతారా? రూ.40 కోట్లు చేతులు మారినట్లు ఆధారాలున్నాయి. ఇన్ని సాక్ష్యాలున్నా ఐదేళ్లుగా అవినాష్‌పై ఒక్క చేయి కూడా పడలేదెందుకు సాక్షాత్తూ ముఖ్యమంత్రే అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ను కాపాడుతున్నారని షర్మిల ఆరోపించారు. కడప ఎంపీగా తనను గెలిపిస్తే ఇదే జిల్లాల్లో నా ఇంటికి వచ్చి కలవొచ్చు .. అవినాష్ రెడ్డి గెలిపిస్తే జైలుకి వెళ్లి కలవాల్సి ఉంటుందని షర్మిల అన్నారు. న్యాయానికి నేరానికి మధ్య జరుగుతున్న పోరాటం కడప ఎన్నికలని స్పష్టం చేశారు. పంచడానికి తన వద్ద డబ్బు లేదని.. వైఎస్సార్ బిడ్డగా వీరి ప్రేమ అభిమానం తన సొంతమన్నరు. రాష్ట్రం అంతా మాఫీయా మయం అయిందని లిక్కర్ మాఫియా,డ్రగ్స్ మాఫీయా,గంజాయి మాఫీయా,ఇసుక మాఫియా,మట్టి మాఫీయా దోచుకుంటోందన్నారు. 10 ఏళ్లలో మన రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేకుండా చేశారని ఆరోపించారు. వైఎస్ వివేకా జగన్ ను ఆయన కొడుకు అనుకున్నారు. సొంత కొడుకు లాంటి వాడి వాడు హంతకులను కాపాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అఃవి దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి.. కాల్ రికార్డ్స్ ఉన్నాయి..హత్యకు ముందు డీల్ మాట్లాడుకున్నారు అని ఆధారాలు ఉన్నాయి..ఇన్నీ ఆధారాలు ఉన్నా..నిందితుడు అవినాష్ రెడ్డి ని కాపాడుతున్నారన్నారు.

## తమ్ముడిని గెలిపించండని చిరంజీవి సందేశం

**హైదరాబాద్ మే 7(నిఘా న్యూస్):** తన కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ది అని ఆయన సోదరుడు, ప్రముఖ నటుడు చిరంజీవి అన్నారు. ఒకరకంగా చెప్పాలంటే అతడు సినిమాల్లోకి బలవంతంగానే వచ్చినా రాజకీయాల్లోకి మాత్రం ఇష్టంతో వచ్చారని చెప్పారు. 'జనమే జయం' అని నమ్మే జనసేనానిని గెలిపించాలని పిఠాపురం ప్రజలను కోరారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియోను చిరంజీవి పోస్ట్ చేశారు. ఇప్పుడా వీడియో వైరల్ అవుతోంది. అభిమానులు అయితే ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'అమ్మ కడుపున ఆఖరి వాడిగా పుట్టినా అందరికీ మంచి చేయాలి. మేలు జరగాలి అనే విషయంలో ముందుంటాడు. తన గురించి కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం నా తమ్ముడిది. ఎవరైనా అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏమైనా చేయాలనుకుంటారు. కానీ పవన్ కల్యాణ్ తన సొంత సంపాదనను కౌలు రైతుల కన్నీళ్లు తుడిచేందుకు ఖర్చు పెట్టడం, సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాడే జవాన్ల కోసం పెద్ద మొత్తం అందించడం, మత్స్యకారులకు సాయం చేయడం చూస్తుంటే ఇలాంటి నాయకుడు కదా జనాలకు కావాల్సింది అనిపిస్తోంది. ఏ తల్లికైనా తన కుమారుడు కష్టపడుతుంటే గుండె తరుక్కుపోతుంది. ఏ అన్నకైనా తన తమ్ముడు అనవసరంగా మాటలు పడుతుంటే బాధేస్తుంది. అలా బాధ పడుతున్న నా తల్లికి ఒక మాట చెప్పా. నీ కొడుకు ఎంతో మంది తల్లుల కోసం, వాళ్ల బిడ్డల భవిష్యత్తు కోసం చేసే యుద్ధం ఇది చెప్పాను. మన బాధ కంటే అది ఎంతో గొప్పది అన్నాను. అన్యాయాన్ని ఎదిరించకుండా మౌనంగా ఉండే మంచి వాళ్ల వల్లనే ప్రజాస్వామ్యానికి మరింత నష్టమని నమ్మి జనం కోసం జన సైనికుడయ్యాడు. తాను బలంగా నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని రాజకీయాల కోసం అంకితం చేసిన శక్తిశాలి పవన్ కల్యాణ్. రాష్ట్ర భవిష్యత్తు కోసం శక్తిని వినియోగించాలి అంటే చట్టసభల్లో అతడి గొంతును మనం వినాలి. 'జనమే జయం' అని నమ్మే జనసేనాని ఏం చేయగలడో చూడాలంటే పిఠాపురం ప్రజలు పవన్‌కల్యాణ్‌ను గెలిపించాలి. వీరికు సేవకుడిగా, సైనికుడిగా అండగా నిలబడతాడు. వీరి కోసం కలబడి వీరి కలలను నిజం చేస్తాడు. గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి పవన్‌ను గెలిపించండని చిరంజీవి కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లోనూ కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి



(మొదటిపేజీ తరువాయి)

కుర్చీ నుంచి దిగిపోవడానికి నేను అల్లాటప్పాగా రాలేదు. ఉద్యమం పేరిట అమాయకులైన పిల్లన్ని చంపి పదవిలోకి రాలేదు. నిరంకుశ ప్రభుత్వంపై పదేళ్లు పోరాడి సీఎం కుర్చీలో కూర్చున్నా. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీ దిగిపోవాలని కేసీఆర్ ఎందుకు అనడం లేదు. కుమార్తె బెయిల్ కోసం ఎంపీ సీట్లను ఆయన మోదీకి తాకట్టుపెట్టారు. ఈ ఎన్నికలు తెలంగాణ – గుజరాత్ మధ్య ఫైనల్ మ్యాచ్ లాంటివి.

విభజన చట్టంలో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు భారీ పరిశ్రమలు ఇచ్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని విభజన చట్టంలో పెట్టారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ప్రాజెక్టును యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసింది. విభజనచట్టంలోని పరిశ్రమలు, ప్రాజెక్టులను మోదీ సర్కారు రద్దు చేసింది. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను మోదీ తన స్వరాష్ట్రం గుజరాత్‌కు తరలించారు. మోదీ గుజరాత్‌కు మాత్రమే ప్రధానా? దేశం మొత్తానికా?ఈ పదేళ్లలో తెలంగాణకు మోదీ గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని రేవంత్ విమర్శించారు.

## రైతుభరోసా విడుదలపై ఇసి ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు భరోసా విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. రైతు భరోసా చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది.రైతు భరోసా నిధుల విడుదలపై ఆంక్షలు విధించింది. ఇదిలా ఉండగా.. ఐదుఎకరాలు పైబడిన వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేస్తున్నట్లు పేర్కొంది. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే నిధులు విడుదలవగా.. తాజాగా ఐదెకరాలుపైబడిన వారికి చెల్లింపులు ప్రారంభించింది. ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మే 9వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా నిధులు విడుదల చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

# పథకాలు ఆపగలరు కానీ.. మా విజయాన్ని ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో సీఎం జగన్ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..జూన్ 4న విశాఖ నుంచే ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పారు. మూడు జిల్లాలను ఆరు జిల్లాలను చేశామన్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చేస్తామని పేర్కొన్నారు. ఉద్దాన సమస్యను పరిష్కరించామని, కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాలు అందకుండా చంద్రబాబు కుట్రలు చేశాడని సీఎం జగన్ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఢిల్లీ వాళ్లతో కలిశాడని దుయ్యబట్టారు. బటన్లు నొక్కిన సొమ్ము పేదలకు అందకుండా కుట్రలు చేశాడని ధ్వజమెత్తారు. ఈ పథకాలకు బడ్జెట్‌లో ఆమోదం కూడా తెలిపామని తెలిపారు. పథకాలు ఆపగలరు కానీ.. మా విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. 14 ఏండ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఏ పేదకైనా మంచి చేశారా? అని ఏపీ సీఎం జగన్ ప్రశ్నించారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన బాబు పేరు చెబితే ఒక్కటంటే ఒక్క స్కీమైనా గుర్తొస్తుందా అని అడిగారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుకొండలో నిర్వహించిన రోడ్ షోలో ఏపీ సీఎం జగన్.. టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు రకరకాల వాగ్దానాలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోవడంతో 2019లో రైతన్నలు, మహిళలు, నిరుద్యోగులు, సామాజిక వర్గాలు, పల్లె, పట్టణ ప్రజలు అంతా కలిసి సైకిల్‌ను ఏ ముక్కకు ఆ ముక్క విరిచి పక్కన పడేశారని విమర్శించారు. 2019 ఎన్నికల తర్వాత తుప్పుబట్టిన సైకిల్‌కు రిపేర్ చేయాలని చంద్రబాబు చాలా కష్టపడుతున్నారని జగన్ విమర్శించారు. ఆ రిపేర్ చేయించడంలో భాగంగా ముందుగా ఎర్ర చొక్కాల దగ్గరికి వెళ్లాడని తెలిపారు.



ఎర్ర చొక్కాల దగ్గరికి వెళ్లినప్పుడు అక్కడ ఫలితం రాలేదని.. దీంతో దత్తపుత్రుడిని పిలుచుకున్నాడని అన్నారు. ఆ దత్తపుత్రుడేమో సైకిల్ మొత్తాన్ని చూసి.. నేను క్యారేజి మీరీద మాత్రమే ఎక్కుతాను.. టీ గ్లాస్ మాత్రమే పట్టుకుని తాగుతానని అన్నాడని విమర్శించారు. మిగతావి తన వల్ల కాదని దత్తపుత్రుడు చెప్పాడని అన్నారు. ఆ తర్వాత వదినమ్మను ఢిల్లీకి పంపించాడని.. అక్కడి మెకానిక్‌లను ఇక్కడికి దింపాడని అన్నారు. ' సైకిల్‌ను ఒక షేప్‌లోకి తీసుకురమ్మని ఆ మెకానిక్‌లను బాబు అడిగాడు. ఆ మెకానిక్‌లు వచ్చి తుప్పుబట్టిన సైకిల్‌ను చూశారు.. ఆ సైకిల్‌కు హ్యాండిల్ లేదు.. సీటు లేదు.. పెడల్స్ లేవు.. చక్రాలు లేవు.. ట్యూబ్‌లు లేవు.. మధ్యలో ఫ్రేమ్ కూడా లేవు.. ఇంత తుప్పబట్టిన సైకిల్‌ను ఎలా బాగు చేస్తామని చంద్రబాబును అడిగారు. అప్పుడు పిచ్చి చూపులు చూసి.. ఇదొక్కటే మిగిలిందని బెల్‌ను చూపించి.. బెల్ కొట్టడం మొదలుపెట్టాడు.' అని విమర్శించారు. ఆ బెల్ పేరే.. అబద్ధాల మేనిఫెస్టో అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు, మోసాలు చేస్తూనే ఉంటారని విమర్శించారు.

అధికారం దక్కితే చంద్రబాబు చేసే మాయలు, మోసాలు ఎలా ఉంటాయో.. 2014 మేనిఫెస్టో చూస్తే తెలుస్తుందని జగన్ అన్నారు. ఇదే ముగ్గురితో అప్పుడు కూటమిగా ఏర్పడి.. ఒక మేనిఫెస్టోను ఇంటింటికీ పంపించాడని గుర్తు చేశారు. ఆ మేనిఫెస్టోతో గెలిచిన తర్వాత.. అందులో చెప్పిన ఒక్క దాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. తమ పాలనలో 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం.

అక్కచెల్లెమ్మలకు నేరుగా రూ. 2లక్షల 70 వేల కోట్లు అందించాం. 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించాం.మేనిఫెస్టోని 99 శాతం హామీలను నెరవేర్చాం. నాడునేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం.ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్ట్ టీచర్లు .ప్రభుత్వ స్కూళ్లలో 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన. బడులు తెరిచే నాటికే విద్యాకానుక, గోరుముద్ద.అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మార్పులు. విద్యారంగంలో మేం చేసిన అభివృద్ధి బాబు హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. ఆసరా, సున్నావడ్డీ,చేయూత.కాపు నేస్తం, ఈబీసీ నేస్తం.అలాగే 31 లక్షల ఇళ్ల పట్టాలిచ్చాం. అందులో 22 లక్షల ఇళ్లు కడుతున్నాం. గతంలో ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా? అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ. 3 వేల పెన్షన్. ఇంటి వద్దకే పౌరసేవలు, సంక్షేమ పథకాలు.సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతన్నకు తోడుగా నిలిచాం. గతంలో రైతన్నకు ఇంత మంచి జరిగిందా?. పెట్టుబడి సాయంతో రైతన్నకు తోడుగా ఉన్నాం. రైతులకు పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గ్రామస్థాయిలోనే రైతులను చేయి పట్టుకొని నడిపించే ఆర్‌బీకే వ్యవస్థ. స్వయం ఉపాధికి అండగా వాహనమిత్ర, నేతన్న నేస్తం,మత్స్యకార భరోసా. నాడునేడు ద్వారా ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మార్చాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షల వరకు పెంచాం. పేషెంట్ విశ్రాంతి సమయంలోనూ ఆర్థిక సాయం అందించాం. ఆరోగ్య ఆసరా, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్.విలేజ్ క్లినిక్‌ల ద్వారా పేదవాడిని ఆదుకున్నాం అని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడుగులు వేశాం. మూడు జిల్లాలను ఆరు జిల్లాలను చేశాం.ఎగ్జిక్యూటివ్‌క్యాపిటల్‌గా విశాఖనుఉద్దాన సమస్యను పరిష్కరించాం. కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం.జూన్ 4న వీరీ బిడ్డ అధికారంలోకి వస్తాడు. వీరీ బిడ్డ అధికారంలో వెంటనే మళ్లీ మొత్తం అందస్తాం. చంద్రబాబు దగ్గర ప్రజల నుంచి దోచేసిన సొమ్ము చాలా ఉంది. దోచేసిన సొమ్ముతో చంద్రబాబు ఓటర్లను ప్రలోభ పెడతాడు బాబు డబ్బులిస్తే తీసుకోండి.. కానీ ఓటేసే ముందు ఆలోచించండి. ఎవరి వల్ల వీరీ కుటుంబానికి మంచి జరిగిందో ఆలోచించండి. వీరీరు వేసే ఓటుతో ఢిల్లీ పీఠం కదలాలి.ఓటు అనే అంతో బాబుకు గట్టిగా బుద్ధి చెప్పాలని జగన్ పిలుపునిచ్చారు.

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

**న్యూఢిల్లీ,మే7(నిఘా న్యూస్):** సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ



స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్..లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

## ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. కానీ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు తొలగించేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దేశంలోని 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు చూస్తున్నారని విమర్శించారు. హక్కులను కాపాడుకునేందుకు ఓటు ద్వారా హస్తం పార్టీని నిలబెట్టుకోవాలి. కాషాయ పార్టీకి ఓటు వస్తే భవిష్యత్తు లేకుండా పోతుంది. ఆ పార్టీ హయాంలో దేశ ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ దేశం కోసం పోరాటం చేస్తున్నట్లు నటిస్తోంది. రాష్ట్రంలో భాజపాకు స్థానం లేకుండా చేయాలి. దేశంలో ఆ పార్టీ అధికారంలోకి రాకుండా బలహీన వర్గాలు కృషి చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం లక్ష్యంగా బీజేపీ ప్రయత్నం చేస్తోందని, అందువల్ల ప్రజలు అప్రమత్తం కావాలని భట్టి విక్రమార్క అన్నారు. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని భట్టి



విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. బిజెపితో ఉన్న ప్రమాదాన్ని గుర్తించి .. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ.. అంటే భుజాలు తడుముకున్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని పేర్కొన్నారు. బిజెపి ప్రజల హక్కులను తొక్కి పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి వస్తేనే రిజర్వేషన్ల కుట్ర ఆగుతోందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఉన్న వాస్తవాలు మాట్లాడితే బీజేపీ నేతలు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యంగం ఇచ్చిన రిజర్వేషన్లను ఎత్తేస్తారా? అని ప్రశ్నించారు భట్టి . రిజర్వేషన్లు ఎత్తేసేందుకు 400 సీట్లు అడుగుతున్నారు.. ఈ ఎన్నికల్లో బీజేపీని బొంద పెట్టాల్సిందేనని చెప్పారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేస్తూ వచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి రాగానే కులగణన చేస్తుందన్నారు. ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మల్టీ పార్టీ సిస్టమ్ ఉన్నటువంటి దేశం భారత్ అని చెప్పారు. 10 సంవత్సరాల్లో దేశంలో బీజేపీ అల్లకల్లోలం సృష్టించిందన్నారు. అవినీతిలో మునిగి తేలిన కేసీఆర్ గురించి మాట్లాడటానికి ఏం లేదని భట్టి అన్నారు.

## రాష్ట్రంలో ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)

హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పొద్దంతా భానుడి భగభగలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలు చోట్ల టెంట్లు కుప్పకూలి పోయాయి. సమయానికి టెంట్ల కింద ఎవరు లేక పోవడంతో పెను తప్పిన ప్రమాదం తప్పింది. దీంతో కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సభ రద్దు అయింది. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభకోసం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురుగాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

కాగా, జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధన్యం తడిసిపోయింది. చెట్లు విరిగి పడటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్షం పడింది. రంగారెడ్డి, భోంగీర్, మల్కాజిగిరి, జనగాం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మంగళవారం ఉదయం అక్కడక్కడా వర్షాలు కురిసి ప్రజలకు కొంత ఊరటనిచ్చాయి. హైదరాబాద్‌లోని మారుమూల ప్రాంతాల్లో కూడా అక్కడక్కడా వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని దక్షిణ ప్రాంతంలోని దిల్‌సుఖ్‌నగర్, కాప్రా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, మలక్‌పేట్, గోషామహల్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల్లో 3 మిల్లీవిరీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. గత కొన్ని వారాలుగా రాష్ట్రంలో ఎండలు చుక్కలు చూపించాయి. ఎండ తీవ్రత నుండి వర్షం హైదరాబాద్ ప్రజలకు ఉపశమనం కలిగించిందని నగర వాసులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. భారీగా ఈదురుగాలులు వీచాయి. కూకట్‌పల్లి, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. బాలానగర్, ఫతేనగర్, సనత్ నగర్‌లోనూ వర్షం పడుతోంది. జీడిమెట్ల, చింతల్, షాపూర్, కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్‌లో ఈదురుగాలతో కూడిన వర్షం కురుస్తోంది. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ ప్రాంతాల్లో పెనుగాలులు వీచాయి. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా చెట్లు, హోర్డింగ్స్ నేలకూలాయి.

## పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రామచంద్రారెడ్డి అక్రమాలను ప్రజలకు వివరించారు. పుంగనూరు ప్రజలకు ఇవాళే స్వాతంత్ర్యం వచ్చిందని వ్యాఖ్యానించారు. నల్లారి కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. కిరణ్‌కుమార్‌రెడ్డికి, పాపాల పెద్దిరెడ్డికి అసలు పోలిక ఉందా? అతన్ని రాజకీయంగా భూ స్థాపితం చేసే వ్యక్తి చల్లా బాబు. కిరణ్ కుమార్‌రెడ్డి ఎంపీ అయితే.. పెద్దిరెడ్డికి నిద్ర పట్టదు. అతని ఆధిపత్యానికి కిరణ్ కుమార్‌రెడ్డి చెక్ పెడతారు. మామిడి కాయల కొనుగోలులో కూడా కవిరీషన్లు కొట్టేశారు. ఇసుక, మద్యం వ్యాపారం మొత్తం పెద్దిరెడ్డి కుటుంబానిదే. ఆ కుటుంబమంతా అవినీతి చేసి రూ.30 వేల కోట్లు కొట్టేశారు. అక్రమ కేసులు పెట్టించి ప్రజలను వేధించారు. అంగళ్లులో తెలుగుదేశం కార్యకర్తలపై దాడి చేసి.. నాతో పాటు 400 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. మా కార్యకర్తలు ఎంత బాధపడ్డారో దానికి తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బాదుడే బాదుడు. మద్యం ధరలు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. చివరికి చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులక రాయి నాటకం ఆడుతున్నారు. మద్యపాన నిషేధం అన్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మే పరిస్థితి వచ్చింది. పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వా టా ఎంత? అవినీతి సొమ్మును కక్కించి జూన్ 4 తర్వాత పేదలకు పంచుతాం చంద్రబాబు ప్రకటించారు. జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలతో ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారని అన్నారు.

## బిజెపికి 400 వస్తే... లీటర్ పెట్రోల్ 400 అవుతుంది

(మొదటిపేజీ తరువాయి)

మీద వాళ్లకు పట్టుదొరుకతలేదని అందుకే ఢిల్లీని చేసినట్లు హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. దాన్ని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ గళం పార్లమెంట్ లో ఖచ్చితంగా ఉండాలని పేర్కొన్నారు. ఇవి ప్రధాని ఎన్నికలు కాదా బీఆర్ఎస్ గెలుసుడు ఏమీ అవసరమని కొందరంటున్నారని,గతంలో కూడా ఇట్లనే మాట్లాడారని తెలిపారు. కానీ ఐదు మంది ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ తెచ్చారని,ఢిల్లీ మెడలు, కాంగ్రెస్ మెడలు వంచేది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. తెలంగాణకు గులాబీ జెండానే శ్రీరామరక్ష అని, ఐదేళ్లలో కిషన్ రెడ్డి అంబర్ పేట్ కు ఒక్క రూపాయ్ తెచ్చిండా..ఒక్క గుడి కట్టిండా, బడి కట్టిండా ఆయనకు ఎందుకు ఓటు వేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సారి బీజేపీ 400 సీట్లు అంటోందని,మళ్లీ బీజేపీకి ఓటు వేస్తే పెట్రోల్, డిజీల్ ధరలు రూ. 400 వరకు పెరుగుతాయని, సిలిండర్ 5 వేలు అవుతుందన్నారు. సికింద్రాబాద్ లో బీజేపోళ్లే కిషన్ రెడ్డి హటావో...సికింద్రాబాద్ బచావో అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. 2014, 2018 లో బీజేపోళ్లను ఓడించింది బీఆర్ఎస్సేన ని,2023 లో కూడా బీజేపీ తీస్ మార్ ఖాన్లు అని చెప్పుకునేటోళ్లను కూడా బీఆర్ఎస్సే ఓడించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెసోళ్లు సిగ్గులేకుండా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటూ ప్రచారం చేస్తున్నారని, మా చెల్లెలు, కేసీఆర్ కుమార్తె 50 రోజులుగా జైల్లో ఉందని,బీజేపీతో మాకు దోస్తీ ఉంటే మా చెల్లెలు జైల్లో ఉండేదా?అని కేటీఆర్ ప్రశ్నించారు. 2014 లో బడేభాయ్..2023 లో చోటా భాయ్ మోసం చేసిండని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తే జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నమ్మి మోసపోయారని, రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్నాడని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు అమలైనయ్ అంటూ రేవంత్ రెడ్డి హోర్డింగ్ లుపెట్టుకుంటున్నాడని విమర్శించారు.సికింద్రాబాద్, మల్కాజ్ గిరి మనమే గెలుస్తున్నామని,పజ్జన్నకు అంబర్ పేట్ లో 50 వేల మెజార్టీ ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 24 ఏళ్లుగా కేసీఆర్తో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే పజ్జన్నను గెలిపించాలని కేటీఆర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు దూసరి లావణ్య గౌడ్, బి. పద్మ వెంకటరెడ్డి, ఇ. విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కే పద్మావతి డీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వర్షంలో తడుస్తూ కూడా ఐదు గంటల పాటు ప్రజలు నిలబడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మ వెంకటరెడ్డి, ఇ. విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కే పద్మావతి డీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ కు బెయిల్... ఎందుకు ఇవ్వకూడదు

(మొదటిపేజీ తరువాయి)

సూచించింది. అయితే సుప్రీం అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అని ప్రత్యేకంగా బెయిల్ ఇవ్వడం సరికాదు. నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎంపీలు ఎమ్మెల్యేలందరికీ బెయిల్ ఇస్తారా సీఎం అయినంత మాత్రాన మినహాయింపు ఉండదు. రాజకీయ నాయకులకు మినహాయింపు ఇస్తున్నామా ఎన్నికల ప్రచారం మరింత ముఖ్యమా ఆరు నెలల క్రితం విచారణకు పిలిస్తే కేజ్రీవాల్ సొంత కారణాలతో విచారణకు రాలేదు. అతను సహకరించి ఉంటే, అరెస్టు చేయాల్సిన అవసరం వచ్చేది కాదు.ఇప్పుడు ఎన్నికల ప్రచారం చేయాలనుకుంటున్నాను అని వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి సమన్లకు గైర్హాజరయ్యారు, ఇది తప్పుడు సందేశాన్ని పంపుతుంది. సీఎం సంతకం లేకపోయినా పరిపాలన ఆగలేదు అని ఈడీ వాదించింది. సీఎం సంతకం లేదని ఎల్జీ ఫైల్స్ ఆపుతున్నారని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదించారు.

## రామంతపూర్ లో బిజెపి విస్తృత ప్రచారం

**హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పొరేటర్ బండారు**



**రామంతపూర్, మే 7 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామంతపూర్ లో బిజెపి నాయకులు శాగ రవీందర్, వేముల వెంకట్ రెడ్డి, ఆది సత్యనారాయణ, రేవు నరసింహ కురుమ, రాపోల్ మహేందర్ ల ఆధ్వర్యంలో భరత్ నగర్, శ్రీనగర్ కాలనీ లకు సంబంధించిన బూత్ లు 257,258,260,261 బూతుల పరిధిలో అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. దేశంలో నరేంద్ర మోడీ మల్కాజ్గిరిలో ఈటల రాజేందర్ కు మద్దతుగా భారీగా ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, వాళ్లకు జగన్ యాదవ్ సంకురి కుమారస్వామి కందకట్ల దయానంద రెడ్డి, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఇల్లిటం నరసింహారెడ్డి, శైలేందర్ రాంబ్రహ్మం సిహెచ్ రాములు పరుశురాం మహిళా మోర్చా అధ్యక్షురాలు తాల్ల మంగ గౌడ్, స్వర్ణ షిండే,అరుణ శారద, ప్రేమలత, సుధ తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ లో నీలం మధు రోడ్డు షో



**మనోహరాబాద్, మే 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలములోని వివిధ గ్రామాల్లో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు రోడ్ షో నిర్వహించారు. ముందుగా రంగాయపల్లి గ్రామన్నీ సందర్శించి మహిళలను హస్తం గుర్తుకు ఓటు వేయమని విజ్ఞప్తి చేశారు. రోడ్ షోలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములు గుంజుకుని డబుల్ ఇళ్ల నిర్మాణం చేసి అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదని దుయ్యబట్టారు. మరియు దళిత బందు, మైనార్టీ బందు, బిసి బందు అని అన్నీ వర్గాలను మభ్య పెట్టిందే తప్ప ఇచ్చిన పాపాన పోలేదు యువతకు ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు. ఈ ప్రచారంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమ్మంట నర్సారెడ్డి, ఆకాంక్ష రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, మెట్టు బాలకృష్ణ రెడ్డి, ప్రసిడెంట్ మల్లారెడ్డి, రమేష్, మల్లేష్, నరసింగరావు, యాదగిరి గౌడ్, భగవాన్ రెడ్డి, అబ్బూరి బాలేశ్, నరాల పెంటయ్య వెంకట్ రెడ్డి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కాళ్ళకళ్ లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం



**మనోహరాబాద్, మే 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఇంటి ఇంటి ప్రచారాన్ని మండల నాయకులు పురం రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా సుజిత్ రెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట రామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయమని వేడుకొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి ఒరగా పెట్టింది ఏమి లేదని కరెంటు కష్టాలు మొదలయ్యాయని రైతు బంధు ఇవ్వడం లేదని కళ్యాణ లక్ష్మి ఎక్కడని, షాది ముబారక్ ఏమైందీ అని దుయ్యబట్టారు. పెళ్లీడు అమ్మాయికి లక్ష, తులం బంగారం ఏదని కాంగ్రెస్ ను ఎండగట్టారు. ఈ ప్రచారంలో వెంకటేశ్ యాదవ్, శ్రీధర్ చారి, ఆజాం, ఇర్ఫాన్, నాగరాజు, రాహుల్ రెడ్డి,సత్యనారాయణ, తదితరులు పాల్గొని విజయ వంతం చేశారు.

## ప్రతి ఇంటా సంక్షేమం.. ప్రతి ముఖంలో సంతోషమే కాంగ్రెస్ లక్ష్యం

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, మే 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్న శేరిలింగంపల్లి ప్రజానీకం,చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,హరిజన బస్తి,సాయి నగర్ తండా,గుట్టల బేగంపేట,వడ్డెర బస్తీలో ఇంటింటికి ప్రచారంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. మియాపూర్ నుండి రామచంద్రపురం వరకు మెట్రో రైలు తెచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. అందరి సహకారంతో చేవెళ్ల నుండి రంజిత్ రెడ్డి కి లక్ష మెజారిటీ ఖాయంగా అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ సారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**వైసిపి ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్**



**టెక్కలి, మే 7 (నిఘా న్యూస్):** కులం,మతం,ప్రాంతం,రాజకీయ భేదాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన సంక్షేమ రథ సారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించమని వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్,ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రజలను కోరారు.మంగళవారం టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి మండలం అయోధ్య పురం, బన్నువాడ,టెక్కలి పంచాయతీలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్, ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్ ను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 99 శాతం హామీలు అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. పార్టీలకు, మతాలకు,కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల. సుజాత, అయోధ్యపురం పంచాయతీ గొల్లపెల్లి.తేజ, ఢిల్లీ, బన్నువాడ పంచాయతీ మోహన్,ఫాల్గుణ, సోమేష్, జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షులు చింతాడ మంజు,వైస్ ఎంపిపి.సభ్యులు మన్నేల. కిషోర్,రమేష్,మండల పార్టీ అధ్యక్షులు కిల్లి అజయ్,టెక్కలి మండలం జేసీయస్ కన్వీనర్ శిగిలిపల్లి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కొండా గెలుపు తథ్యం



ఓ ఇస్త్రీ కొట్టు వద్ద ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న రవికుమార్ యాదవ్.

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి, మే 7 (నిఘా న్యూస్):** దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారబోయిన రవి కుమార్ యాదవ్ అన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో వెంకటేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి వివరిస్తూ ఓటరును ఆకర్షిస్తున్నారు.దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని ఆదరించాలని కోరారు. అలాంటి వారే నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తారని ఆయన తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి పోలింగ్లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని రవి కుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు శంకరయ్య, శ్రీహరి యాదవ్, గోపాల్ రావు, మనోజ్ రేపాన్ రాజు లక్ష్మణ్, తిమ్మయ్య, భాస్కర్ గౌడ్ ,సాయి భాస్కర్ రెడ్డి స్రవంతి లలితా రెడ్డి, కవిత మమత జయశ్రీ, రేణుక, కళ్యాణ్, బంటి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో కి భారీగా వలసలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హమీద్ పటేల్.

**కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్**

**శేరిలింగంపల్లి, మే 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. మంగళవారం హమీద్ పటేల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్,బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, పార్టీ కండువా కప్పుకున్నారు. అందులో భాగంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి,తనయుడు ఆర్యన్ రెడ్డి చేతుల మీదుగా కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ ఏ బ్లాకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ హిమమ్ కి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోనికి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాంగ్రెస్ యువ నాయకులు, ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసీసీ స్పోక్ పర్సన్ వేణు గోపాల్ రెడ్డి, టీ. కృష్ణ, అఖిల్ పటేల్, ఫాజిల్ పటేల్, ఆదిల్ పటేల్, సాజీద్ భాయ్, హనీఫ్ భాయ్, జాఫర్, సమద్, రూపారెడ్డి, జంగం గౌడ్, అడ్వకేట్ కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెల్లిపాకలో హోరెత్తిన ప్రచారం

**ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సైనికుల ప్రచార జోరు**



**ఎటపాక, మే 7 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఎస్టి ఎస్సి కాలనీ ల్లో అలాగే కూనవరం రూటు లో రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి మిరియాల శిరీష దేవి అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ కమిటి అధ్యక్షుడు ఏలూరి వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు. అలాగే ప్రధానంగా రహదారులు త్రాగునీరు వంటి సమస్యలు పరిష్కారానికి మార్గం చూపారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు టిడిపి ప్రభుత్వం కల్పించిందని అన్నారు.కార్పొరేషన్ ల ద్వారా రుణాలు కల్పించడం జరిగింది అని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకొస్తే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు వస్తాయి అని అన్నారు.టీడిపి సూపర్ హిట్ కార్యక్రమాలు ఇంటింటా ప్రచారం చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్స. భద్రమ్మ, తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ జనసేన ఉపాధ్యక్షుడు మంద సుబ్రమణ్యం బీజేపీ నాయకులు నలజాల శ్యామ్ ,టీడిపి సీనియర్ నాయకులు రెడ్డి రామకృష్ణ, వీర్ల శ్రీకాంత్, యర్రా ఉమా మహేశ్వర రావు మద్దాజు శ్రీధర్ ఏలూరి ఠాగూర్, మాగంటి వెంకటరత్నం,కత్తుల రాజ శేఖర్, రాయల ఈశ్వరరావు. గొడ్ల శ్రీను చింతా నరసింహారావు చింత సిసింద్రీ, ముత్తేశ్వర రావు, నూకల దివ్య గొర్రుముచు. రాము, ఆశాభి దానురి అచ్యుత్ పిడియాల సందీప్ పెట్టేం అజిత్, తిరువీధుల నవీన్, తిరుపతయ్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పాలట ముప్పిరెడ్డిపల్లి గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు నరాల పెంటయ్య, పాలట రమేష్ వీరితో పాటు కార్యకర్తలు 50 మంది వరకు కార్యకర్తలు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో తుమ్మంట నర్సారెడ్డి సమక్షంలో మహిపాల్ రెడ్డి ప్రోద్భలంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన పథకాలకు ఆకర్షితులై కండువా కప్పుకున్నారు.

*-మనోహరాబాద్, మే 7 (నిఘా న్యూస్):*

## బొజ్జిగుప్ప గ్రామంలో.. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



**ఎటపాక, మే 7 (నిఘా న్యూస్):** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం బొజ్జిగుప్పా గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ను, రంపచోడవరం అభ్యర్థి మిరియాల శిరీషను గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కల్లూరి కృష్ణ తుర్రం విజయ్ కనితి కళ్యాణ్ మండపం వెంకటేష్, సోడే జంపన్న సోడే శేఖర్ తుర్రం సాయి ఓకే తరుణ్ పూణే పవన్ కళ్యాణ్, ముర్రం కిరణ్, సీసం వీరభద్రం తదితరులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు మద్దతుగా ఆర్యవైశ్యుల సమావేశం

**ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కాలువ సుజాత**



**సైనిక్ పురి, మే 7 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికి ఓటేసి గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. కాప్రా సర్కిల్ ఏఎస్‌రావునగర్‌లోని వాసవి భవన్‌లో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మహాత్మగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు తన ప్రాణాన్నే పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు మొదటి నుంచి కూడా కాంగ్రెస్‌తోనే ఉంటూ వస్తున్నారని గుర్తు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం వైపు నిలపడే కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తున్నట్టుగా తెలిపారు. ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలోనూ కాంగ్రెస్ అభ్యర్థి సునీత రెడ్డికి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కాలువ సుజాత పెద్ది నాగరాజ్ పెద్ది సీను ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## మోసాల బడే బాయ్ కి ఓటుతో బుద్ధి చెప్పండి

**చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల**



**చిలుకా నగర్, మే 7 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరు గా సాగుతోంది. డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసమే అహర్నిశలు తపనపడే కేసీఆర్ ని గెలిపించాలంటే, ఈవీఎంలోని నాలుగో (4) సీరియల్ నెంబర్ పై కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, బాలు యాదవ్ శ్యామ్ బాలు ముదిరాజ్, మార్క శీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి గెలవడం ఖాయం

**పీసీసీ కార్యదర్శి ఎల్మేటీ అమరేందర్ రెడ్డి**



**బాలాపూర్, మే 7 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని పీసీసీ కార్యదర్శి ఎల్మెటి అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జల్పల్లి మున్సిపాలిటీ లోని కొత్తపేట్ వార్డ్ నెంబర్ 3, వాద్యాజుబన్ కాలనీ, నబిల్ కాలనీ, ఆల్ జుబేర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాం జగదీష్ గౌడ్, జగన్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, పాషా బాయ్, మహబూబ్, రాజు సింగ్, అన్వర్ బాయ్, అజీజ్, సల్మాన్, అబుబీన్ అలి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీటి నర్సింలు, శ్రీకాంత్, వెంకట్ గౌడ్,నర్సయ్య, బాలెళ్ళు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, మే 7 (నిఘా న్యూస్):*

## ఈటల సమక్షంలో బిజెపిలో చేరికలు

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**కీసర, మే 7 (నిఘా న్యూస్):** గత పది సంవత్సరాలుగా ప్రపంచ దేశాల్లోనే భారతదేశం గర్వించదగ్గ పేరు ప్రఖ్యాతాలు సాధిస్తూ అభివృద్ధిలో ప్రపంచానికి ధీటుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చెంద్రారెడ్డి,బిజెపి నాగారం మున్సిపల్ ప్రధానకార్యదర్శి మామిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ 11వ వార్డు మధురానగర్ లోని రెసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు భారీ సంఖ్యలో భారతీయ జనత పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, సూర్య శేఖరరెడ్డి, సురేందర్ రెడ్డి,225 బూత్ అధ్యక్షులు బిఎస్ఎన్ఎల్ రమేష్ ముదిరాజ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



**కోనసీమ, మే 7 (నిఘా న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబరు గల జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీను నాయక్ నేతృత్వంలో స్టాటిక్ సర్వ్యులేషన్ టీం ఇంచార్జ్ కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం రాజానగరం నుండి అమలాపురం వైపుగా ఏపీ 39 ఎల్ క్యూ 2772 నెంబరు గల కారులో 15,600 రూపాయల విలువ గల 180 ఎమ్మెల్, సామర్థ్యంతో ఉన్న 104 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనపరుచుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు వంటి తదితర వస్తువులను సరైన ఆధారాలు లేకుండా తరలించినచో కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఏఎస్ఐ సూర్యచంద్రరావు, సిఐఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు



**రావులపాలెం, మే 7 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో చెల్లిరేవు నుండి వైసీపీని వీడి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ గారు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చిట్టూరి శ్రీనివాస్, నీలా సతీష్, బొక్కావీరభద్రుడు వాసంశెట్టి మణికంఠ, కుడిపూడి రామకృష్ణ కుడిపూడి వేబిజ్, చిట్టూరి శ్రీనివాస్,కట్టా దుర్గా ప్రసాద్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, ఆకుల రామకృష్ణ రాచకొండ శ్రీను,గుబ్బల వెంకటరమణ, కేతా శ్రీను, గంధం ఆంజనేయులు, చిట్టూరి తాతాజీ, సానబోయిన సూరిబాబు, సానబోయిన గోవిందు, చిట్టూరి శ్రీను, పితాని వెంకట్రావు సానబోయిన ప్రసాద్ పితాని ఉమా మహేశ్వరావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల



**ఉప్పల్, మే 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ సిపిఎం పార్టీ ఆఫీస్ లో మంగళవారం 18వ పార్లమెంట్ సిపిఎం ఎన్నికల ప్రణాళికను బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద, ఉప్పల్ సిపిఎం నాయకులు జె.వెంకన్న, ఎండి గౌస్ భీష్మాచారి, ఊర్మిళ, ఆంజనేయులు, ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ సిపిఎం పార్టీ నాయకులు జె.వెంకన్న మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కెసిఆర్ భయంతో రైతుబంధు నిధులు విడుదల



### టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

**గంభీరావుపేట, మే 7 (నిఘా న్యూస్):** కెసిఆర్ తలపెట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్ పార్టీ గుండెల్లో దడ పుట్టి రైతుబంధు నిధులు విడుదల చేసిందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమైనవని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆరోపించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కొండూరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రైతు రుణమాఫీ హామీని అమలు చేయమంటే వాయిదాల మీద వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఆనాడు రైతుబంధు కేసీఆర్ ప్రభుత్వం ఇస్తామంటే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని ఇవ్వకుండా ఆపింది కాంగ్రెస్ పార్టీయే అని, రైతు భరోసా 15 వేలు ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని, కేసీఆర్ బస్సు యాత్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రైతుబంధు నిధులు విడుదల చేయించాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేసింది రైతుల మీద ప్రేమతో కాదని ఎన్నికల నేపథ్యంలోనే రైతు బంధు వేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఏ విధంగా అయితే రైతుబంధు అందరికీ రైతులకు ఇచ్చిందో ఆ విధంగానే రైతుబంధు ఇవ్వాలన్నారు. మొదటిగా రైతుబంధు రేవంత్ రెడ్డి ఐదు ఎకరాల లోపు వరకే వస్తాయని, కేసిఆర్ పోరాటంతోనే ఐదు ఎకరాల పైబడిన రైతులకు కూడా ఇచ్చాడని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు అబద్దాల పునాదులపై ఏర్పడిందని ఆరోపించారు. కౌలు రైతులకు ఇస్తామన్న రైతు బంధు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఒకసారి చూసి తెలంగాణ ప్రజలు మోసపోయారని ఇప్పుడు మోసపోయే పరిస్థితి లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు అన్ని మోసపూరిత మాటలని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక అబద్ధాలు ఆడుతున్నాడన్నారు. ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయంతే వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఏ విధంగా రాష్ట్రం కోసం ఉద్యమం చేశామో ఆ విధంగా ఉద్యమం చేస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని తెలంగాణకి బిజెపి ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. కేవలం దేవుడు పేరుపై ఓటు రాజకీయం చేస్తుందని బండి సంజయ్ కరీంనగర్ కి ఏమి చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి పేరుకే కాంగ్రెస్ లోపట టిడిపి ఉందని రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడైనని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే, ఆంధ్రాలో బాబు అధికారంలోకి వస్తే జూన్ రెండు తర్వాత హైదరాబాదును కేంద్రపాలితంగా ప్రాంతంగా చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రశ్నించే గలం పార్లమెంటులో ఉండాలి కాబట్టి కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జెడ్ పి టి సి కొమిరిశెట్టి విజయ, మండల పార్టీ అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట యాదవ్, నేతలు, వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్ గంధ్యడపు రాజు గోగు లింగం యాదవ్, కమలాకర్ రెడ్డి గడ్డి హరీష్ వహీద్ కిషనరావు ఎగదండీ స్వామి ఎగదండీ రవి నాగరపు దేవేందర్ చిట్టంపల్లి రాజు ఆనందం దోసల రాజు నవాజ్ బాలకిషన్ మోసే నారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**సిద్దిపేట, మే 7 (నిఘా న్యూస్):** సిద్దిపేట పట్టణ పరధిలోని ఆరవ వార్డు మొదలుకొని ఇరవై ఆరవ వార్డు వరకు మెదక్ బీజేపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశంలో మోడి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా బీజేపి శ్రేణులు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్ణయాలతో దేశంలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. దేశ ప్రజలు హితం కోసం ప్రధాని మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్, సిద్దిపేట ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ తొడుపునూరి వెంకటేశం, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కెమ్మసారం సంతోష్ కుమార్, పిట్ల నరేష్, బొడ్డు సునీల్, బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి బొమ్మగోని పద్మ, మాజీ కౌన్సిలర్ బాసంగారి వెంకట్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు లక్కర్స్ కృష్ణ,చెంది సత్యనారాయణ, గుండం లక్ష్మారెడ్డి, సిద్దిపేట పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు దొంతుల సురేష్, వీరారెడ్డి పట్టణ కార్యదర్శి కాసనగొట్టు సంతోష్ కుమార్, బిజెపి సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి యాదమ్ రావు,సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి భోగి శ్రీనివాస్, పాంపడిగే వేణు,జక్కుల వెంకటేశం, వినోద లింగం, బోదాసు కనకరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీమంత్రి చందు మహారాజ్ వర్ధంతి వేడుకలు



**తాండూరు, మే 7 (నిఘా న్యూస్):** స్వర్గీయ మాజీమంత్రి చందు మహారాజ్ వర్ధంతి వేడుకలను వారి కుమారులైన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నరేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్ కుమారులు రోహిత్ మహారాజ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మహారాజ్, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ సమాధి దగ్గరకు చేరుకుని పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మహారాజ్ ఇంటి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం బషీరాబాద్ సంత దినం కావడంతో చిరు వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ అభిమానులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, వారి సేవలను కొనియాడారు. స్వర్గీయ చందు మహారాజ్ మంత్రివర్గంలో తాండూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి చందు మహారాజ్ లాగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని, పార్టీలు ఏవి అధికారంలో ఉన్న ప్రాంత ప్రయోజనమే ముఖ్యమని తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## వంద శాతం. ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ప్రశంసా పత్రాలు



**పాలకుర్తి, మే 7 (నిఘా న్యూస్):** పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన మండలంలోని ఉత్తమ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. మండలంలోని ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ పాలకుర్తి,జడ్పీహెచ్ఎస్ బొమ్మెర,జడ్పీహెచ్ఎస్ ముత్తారం, జడ్పీహెచ్ఎస్ దర్దేపల్లి జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల గూడూర్ 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినందుకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా జిల్లా విద్యాశాఖ అధికారి రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య ప్రధానోపాధ్యాయులు. పాయం శోభారాణి, ముచింతల రామ్మోహన్ రావు, కొండ సురేందర్, కుల్లా ప్రవీణ్ కుమార్, సంధ్యారాణి, మనోహర తదితరులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది సరేష్, తాడూరు రమేష్, దండిగ అరుణ, ఇందిర, కిషన్, విజయేందర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే అరికేపూడి



**శేరిలింగంపల్లి, మే 7 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రెండు లక్షల 20 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద బడుగు బలహీన వర్గాలకు వరం లాంటిదని,ఆపదలో ఉన్నవారికి అపన హస్తంలా ఆదుకుంటుందని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ కి చెందిన సోహైల్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన నిధులను చెక్కు రూపేణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, కాశినాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీనివాస్, నవాజ్, కటిక రవి,ఆరవ రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాదర్ గుల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### గురువుల బెత్తం దెబ్బలు గుర్తు చేసుకున్న విద్యార్థులు



**బాలాపూర్, మే 7 (నిఘా న్యూస్):** అలనాటి స్మృతులు, ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలు, ఆట పాటలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్న పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళ్తే 1999-2000 సంవత్సరంలో నాదర్ గుల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సందడి చేశారు. ఇంగ్లీషు, హిందీ, సైన్స్ టీచర్లు అంటే ఎంత భయమో వారి ముందే చెప్పారు. ప్రస్తుతం ఒక్కొక్కరు ఒక్కో వృత్తిలో స్థిరపడ్డారు. తమ ఉన్నతికి బాటలు వేసిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు. నాటి విద్యార్థులే నేటి తల్లిదండ్రులుగా తమ పిల్లలను, వారి ఉద్యోగ, వ్యాపారాలను పరిచయం చేసుకుని ఉల్లాసంగా ఆత్మీయులతో గడిపారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ జడ్పీ హైస్కూల్ 1999-2000 సంవత్సరంలో పని చేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా కాచిగూడ చెప్పల్ బజార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి తదితరులు.

*-కాచిగూడ, మే 7 (నిఘా న్యూస్):*

## కడియంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**దేవరుప్పుల, మార్చి 7 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కొత్తవాడలో ఓటర్లనభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ బోనగిరి యాకస్వామి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, ఓడపల్లి రవీందర్, దుద్దుల సత్తయ్య,మొలుగూరి రమేష్, భూక్య మల్లేష్ ఈదునూరి రాజు, ఉప్పుల ఉప్పలయ్య, పులిగిల్ల వెంకన్న, జక్కుల గంగరాజు బుర్ర ప్రభాకర్ పులిగిల్ల ఎల్లయ్య,తీగల కొండయ్య, ఆకుల మల్లయ్య,మహేష్, ఐలయ్య, అశోక్ యాదయ్య రమేష్ ,మల్లేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించాలి



**దేవరుప్పుల, మార్చి 7 (నిఘా న్యూస్):** తెలంగాణకు ఇంటి పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలంలోని నిర్మాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రామిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీల మోసాలపై ప్రతి ఇంటా చర్చ పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను అడగడున నిలదీయాలని అన్నారు. మతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టి భాజపా పార్టీ లబ్ది పొందాలని చూస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ భాజపా పార్టీలకు ఓటుతో ప్రజల బుద్ధి చెప్పడం ఖాయమని వరంగల్ పార్లమెంటుపై గులాబీ జెండా ఎగరవేయడం తథ్యం అన్నారు.



నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డికే అరుణ గెలుపు కోసం బిజెపి మండల నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి డీకే ను గెలిపించాలని రమేష్ కోరారు ఈ ప్రచారంలో భరత్ తదితరులు పాల్గొన్నారు.

-నారాయణపేట, మే 7 (నిఘా న్యూస్):

## వట్టూరులో బిఆర్ఎస్ ప్రచారం



**తూప్రాన్, మే 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వట్టూరు, నరసంపల్లి గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. తూప్రాన్ మండల నాయకులు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని విస్తృతస్థాయిలో చేయడం జరిగింది, ఇందులో భాగంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉన్న వెంకటరాంరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబుల్రెడ్డి సత్య నారాయణ గౌడ్, ఆంజనేయులు గౌడ్, హరీష్ గౌడ్, స్వామి గౌడ్, జనార్ధన్, నరేష్, కత్తుల సత్య నారాయణ, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తట్టిఅన్నారంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్, మే 7 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం 16వ వార్డులో సోమవారం రాత్రి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి చామల డింపుల్ స్థానిక వార్డు కౌన్సిలర్ దేవిడి గీత, వేణుగోపాల్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి నాయకులు చిరంజీవి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి.. క్యామ మల్లేశం గెలుపు కోసం ప్రచారం



**వలిగొండ, మే 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపారాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి మండల ఇన్చార్జి మహిళ అధ్యక్షురాలు మద్దెల మంజుల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ఉపాధి హామీ కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు కట్ట సురేష్ మట్టిపల్లి వెంకటేశం సంగిశెట్టి చంద్రయ్య సంగపాక స్వామి పాలకూర్ల ఎల్లయ్య బందారు రాంరెడ్డి ఉంద్రా భగవంతు రెడ్డి నల్లబోలు మచ్చగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు గ్లూకోస్ ప్యాకెట్ల పంపిణీ



**వలిగొండ, మే 7 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం నెమలికాల్వ గ్రామంలో మంగళవారం విబియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు, గ్రామస్తులకు ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బ తగలకుండా గ్లూకోజ్ సంబంధించిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగాల బిక్షపతి గౌడ్, కో ఆప్షన్ మెంబర్ రేగు మల్లేష్, నిలుగొండ వేంకటెష్, వంగాల శ్రీనివాస్ గౌడ్, గొలనుకొండ అశోక్,వంగాల బాస్కార్, నాగరాజు గౌడ్ ,గొలనుకొండ సాయి, ఎదురుగట్ల శ్రీరాములు, కొమ్ము లింగస్వామి,మచ్చగిరి, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భక్తులకు, ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

- మోడీ మూడవ సారి ప్రధానిని చేయాలి
- మహిళా రజక సంఘం వ్యవస్థాపకురాలు, బిజెపి నేత ఎం.రాజేశ్వరి



**సికింద్రాబాద్, మే 7 (నిఘా న్యూస్):** లౌకికవాదం ముసుగులో భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఎవరైనా హిందూ మతాన్ని, హిందూ ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను దూషిస్తే నాలుక చీరేస్తాం అంటూ బిజెపి ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి హెచ్చరించారు. జాతీయ స్థాయిలో బీజేపీకి పెరుగుతున్న ఆధరణను చూసి జీర్ణించుకోలేక హిందూ సమాజాన్ని విడదీయడం కోసం కాంగ్రెస్,బిఆరెఎస్ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి మైనార్టీ ప్రజల సంతుష్టీకరణ కోసం అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట కాకముందే అయోధ్య రాముని అక్షింతలు అని రేషన్ బియ్యానికి పసుపు రాసి గ్రామాల్లో పంచారని బహిరంగ వేదికల ద్వారా విమర్శించడం ముఖ్య మంత్రికి హిందువుల పట్ల ఉన్న దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. మోడీ అమిత్ షా లను ఏక వచనంతో సంబోధిస్తూ రారా పోరా అని మాట్లాడడం చూస్తే కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతుందని అభద్రత భావంతో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మత ప్రాతిపదికన దేశాన్ని మూడు ముక్కలు చేసి ముస్లింల కోసం ప్రత్యేక దేశం ఇచ్చి ఇవాళ ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల ఏ పార్టీ మతతత్వ పార్టీయో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ 370 ఆర్టికల్ పునరుద్ధరిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరోసారి దేశ విభజనకు బీజం వేసినట్లు అవుతుందని అందుకే కాంగ్రెస్ భారత్ కోసం బిజెపి ఓటేయాలని కోరారు.దేశాన్ని ముక్కలు చేయాలన్న కన్నయ్య కుమార్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే దేశాద్రోహులకు శిక్షలు పడేలా చేసిన ఉజ్వల్ నిఖంకు బీజేపీ టికెట్ కేటాయించిందని అందుకే దేశ ద్రోహులకు దేశభక్తులకు మధ్య జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తుల పార్టీ బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు.

# మోడీ వస్తే ఉపాధి చట్టం రద్దు ఖాయం

### ఉపాధి చట్టం రక్షణ కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి



**వలిగొండ, మే 7 (నిఘా న్యూస్):** మోడీ అధికారంలోకొస్తే ఉపాధి హామీ చట్టం రద్దు చేపడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గోకారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించే మాట్లాడుతూ అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగార్చే పద్ధతుల్లో వ్యవరిస్తూ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధి హామీలో తీసుకు రావడం జరిగిందని కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద ఎత్తున బకాయిలు పేరుకు పోయాయని గత సంవత్సరం తో పాటు ఈ సంవత్సరం పనిచేసిన కార్మికులకు ఆరేడు వారాల బిల్లులు రాకపోవడం మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పనిచేసే చోట నీడ నీరు ప్రైమరీ చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు అనుమతిస్తూ 18 94 జీవోను తీసుకురావడం అని జరిగింది. కానీ పని చేసే చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. కాబట్టి పంచాయతీ కార్యదర్శుల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలీనిచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కానీ ఎర్రటెండలో పనిచేస్తున్న కూలీలకు 100,150 కి మించి రావటం లేదని కరువు, తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని చట్టం వచ్చినటువంటి నేటి వరకు రెగ్యులర్ గా పని చేస్తున్న కార్మికులకు కొలతలు లేకుండా 300 రూపాయల కూలీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,నాయకులు నారి రామస్వామి, నారి జంగయ్య, కొమ్ము ముత్తయ్య,శనిగారపు నరిసింహ, తదితరులు పాల్గొన్నారు.

### ఊసరవెల్లికన్నా..

# వేగంగా రంగులు మారితే వ్యక్తి కడియం



వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్

**వరంగల్, మే 7 (నిఘా న్యూస్):** వరంగల్ ప్రెస్ క్లబ్ లో వేముల నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశం మోడీ యే మళ్ళీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. 13 తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేస్తామని ప్రజలు డిసైడ్ అయ్యారు.బుధవారం (నేడు) జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన సభకి ప్రజలు, బిజెపి కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వరంగల్ పార్లమెంటు ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ ను అభివృద్ధి చేస్తాను.కేంద్రంలో గెలిచేది మోడీ. ఇక్కడ గెలిచేది అరూరి. కడియం శ్రీహరి చరిత్ర అందరికీ తెలియాలి. కడియం శ్రీహరి ఒక మేక వన్నె పులి.ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి కడియం. కడియం శ్రీహరి 20 సంవత్సరాలు మంత్రిగా ఉండి వరంగల్ జిల్లా అభివృద్ధి చెందలేదు అని చెప్పడం విడ్డూరంగా ఉంది.మంత్రిగా ఉండి అభివృద్ధి చెయ్యాలేని వాడివి ఇప్పుడు ఎలా చేస్తావో చెప్పాలి.కడియం శ్రీహరి నీకు దమ్ము ధైర్యం ఉంటే నేను ఎక్కడ కబ్జా చేశానో నిరుపించు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కొండా సురేఖకు టిక్కెట్ రాకుండా చేసింది నువ్వు కదా తాటికొండ రాజయ్య మీద అనేక ఇబ్బందులు పెట్టి లేనిపోని ఆరోపణలు అంటకట్టి రాజకీయం బదనం చేసింది నువ్వు కదా. నేను మూడో సారి గెలిస్తే బిఆర్ఎస్ ప్రభు త్వంలో మంత్రిని అవుతానని నన్ను ఓడించడం కోసం కుట్రలు చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు. నన్ను గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ లో చేసే అభివృద్ధి పనులను మీ ముందు ఉంచుతున్నాను. మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ చేస్తాను. వరంగల్ ను ఐటి హబ్ గా మా రుస్తాను. పాలకుర్తి నియోజకవర్గంలో కోడకండ్ల లో మినీ టెక్స్ టైల్ పార్క్ పనులు పూర్తి చేయిస్తాను. కాజీపేట నుండి భూపాలపల్లి కి నూతన రైల్వే లైన్ తెస్తాను. పార్లమెంట్ లో వ్యవసాయ అనుసంధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తాను. ఆసియా ఖండం లోనే రెండవ అతి పెద్ద వ్య వసాయ మార్కెట్ ఎనుమాములను ఆధునీకరణ చేస్తా. గతంలో ఎవరు చేయని అభివృద్ధి నేను చేసి చూపిస్తాను. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు మధు బీఆర్ లెనిన్ దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, మెండు రవీందర్.వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



**సిద్దిపేట, మే 7 (నిఘా న్యూస్):** రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అయితే ప్రగతి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తారని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని దుద్దెడ వెలికట్ట రవీంద్రనగర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలంమధుకు ఓటేసి గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కోమ్ము మల్లికార్జున్ మాదిగ మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్ దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజ అఖిల్ యాదవ్ వెలికట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, రవీంద్రనగర్ మంద కొమురయ్య, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సాలయ్య నాయకులు చిన్న శ్రీనివాస్ ప్రతాప్ చందర్, శ్రీనివాస్ గౌడ్,అరే వెంకటి, భాస్కర్ గౌడ్, చారి, కనకరావు, నూరొద్దీన్,రాజు,గున్నాల కృష్ణమూర్తి, కర్ణాకర్, మిద్దెషెంబయ్య,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మలక్ పేటలో ఎంఐఎం ఎమ్మెల్యే ప్రచారం



**మలక్ పేట్, మే 7 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ కి మద్దతుగా డివిజన్ పరిధిలో మలక్ పేట్ ఎమ్మెల్యే మహమ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ నిధులతో క్షేత్రస్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. మరోసారి ఎంఐఎం పార్టీకి మద్దతు ఇచ్చి బాజీ మెజార్టీ తో గెలిపించాలన్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలేరు ఎన్నికల ప్రచారం



**బాగ్ అంబర్ పేట్, మే 7 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం బాగ్ అంబర్ పేట్ డివిజన్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నందనవనం, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, సంజయ్ గాంధీ నగర్ బస్తి, సాయిబాబా నగర్ కాలనీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## చేగుంట చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



**నారాయణపేట, మే 7 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్, టీమ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా కర్ణాటక రాష్ట్రం యాద్గిరి జిల్లా వాడి నుండి రచూర్ జిల్లా మన్వి కి వెళ్తున్న మహమ్మద్ హుస్సేన్ తండ్రి మొహమ్మద్ సాదిక్ అనే వ్యక్తి కి చెందిన వాహనం తనిఖీ చేయగా 16,47,100 రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కి పంపించడం జరిగిందని కృష్ణ ఎస్సై ఎండి నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## మోదీ సభను విజయవంతం చేద్దాం

### బిజెపి మండల అధ్యక్షుడు అంజగౌడ్



**ముస్తాబాద్, మే 7 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అంజగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంజగౌడ్ మాట్లాడుతూ వివేకానంద విగ్రహం నుండి వందల మంది బిజెపి కార్యకర్తలతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బుధవారం వేములవాడలో జరిగే భారతీయ జనతా పార్టీ భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. కావున పెద్ద ఎత్తున ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యమని తెలిపారు.ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని అందుకే ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి పక్షాన ప్రచారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ ని మరొకసారి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## తెలుగుదేశంలోకి భారీగా చేరికలు



**విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్):** విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 23వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉమ్మడి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు చేతుల మీదుగా వైకాపా జిల్లా కార్యదర్శి అచ్చి రమేష్ రెడ్డి ఉమా, వంద మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి వైకాపాలో కొనసాగిన తగిన ప్రాధాన్యత లేదని ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుపుకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి ప్రతాప్ 23 15వ వార్డుల నాయకులు కార్యకర్తలు జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**భువనగిరి, మే 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పులిపలుపుల అంజయ్య, బుంగ మన్నెమ్మ, కాడిగళ్ల రామనరసింహతో పాటు 35 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్.కె రసూల్ స్థానిక ప్రాదేశిక సభ్యులు సామ రామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ నాయకురాలు కేశిరెడ్డి నీరజ, పులుపలుపుల రాములు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాడిగళ్ళ రవి గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత



**పెబ్బేరు, మే 7 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన రాంపోగు బాలమ్మ అనారోగ్యం కారణంగా సోమవారం రాత్రి మృతి చెందడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇట్టి విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా మేఘన్న చేయూత కింద 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు,కావలి భగవంతు,బేరికి లక్ష్మణ్, కావలి బాలకృష్ణ,మరగల వెంకటేష్, పిట్ట మన్నెం,రాంపోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారికి మద్దతుగా నేతల ప్రచారం



**విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్):** విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సీ లక్ష్మి కి, ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి. విశాఖపట్నం మాజీ జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు ఆధ్వర్యంలో వైసిపి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92వార్డు పరిధిలో జనతాకాలనీ, కంపరపాలెం, పద్మనాభం కాలనీ, వెంకటాపురం, నందమూరి నగర్ లో రోడ్ షో చేసారు.ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు ,92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుడ్డుపాలెంలో మద్యం సీజ్



**చోడవరం, మే 7 (నిఘా న్యూస్):** చోడవరం మండలం నరసాపురం రెవెన్యూ దుడ్డుపాలెం బస్టాప్ వెనుక అక్రమంగా నిల్వ ఉంచిన ఏడున్నర లక్షల రూపాయల విలువ గల 5833 మద్యం బాటిల్స్ ను చోడవరం పోలీసులు మంగళవారం సీజ్ చేశారు.సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బి.సత్యన్నాయుడు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా దుడ్డుపాలెం వెనుక ఇటుకల బట్టి పాకలో అక్రమంగా నిలువ ఉంచిన 120 మద్యం బాక్సులతో పాటు విడిగా ఉన్న 78 బాటిల్స్ స్వాధీనపరచుకొని సీజ్ చేశారు.



**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశం మేరకు పాలకుర్తి పట్టణ కేంద్రం లో ఇంటింటి ప్రచారంలో భాగంగా. ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి కి తిరిగి ప్రచారం నిర్వహించారు.**

*-పాలకుర్తి, మే 7 (నిఘా న్యూస్):*

## వైరాలో బిజెపి బైక్ ర్యాలీ..

# కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

**వైరా, మే 7 (నిఘా న్యూస్):** కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్?రావు అన్నారు.జిల్లాలోని వైరా నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి వినోద్?రావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం బైక్ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు.వైరా శాస్త్రీనగర్ లోని సాయిబాబా ఆలయంలో మాజీ మంత్రి కమల్ మంజు జియో కాకతీయతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్ షో ప్రారంభం సందర్భంగా వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి డప్పు కొట్టి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి వినోద్?రావు మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ మూడోసారి అధికారం



చేపట్టడం ఖాయమన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. దేశంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400 సీట్లు గెలువడం ఖాయమన్నారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి వినోద్? రావు సునాయాసంగా గెలుస్తారని పొంగులేటి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి బీజేపీ ప్రభుత్వాన్ని గాడిద గుడ్డు పేరుతో చలోక్తులు విసురుతున్నారని, అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్ రెడ్డి,శ్యామ్ రాథోడ్,నెల్లూరు కోటేశ్వరరావు, రంగా కిరణ్, ఏలే భద్రయ్య, వెంకటకృష్ణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ సమక్షంలో తెలుగుదేశంలో చేరికలు



**చింతూరు, మే 7 (నిఘా న్యూస్):** ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సమక్షంలో మంగళవారం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన 96 కుటుంబాల గిరిజనలు తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల శిరీష దేవి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక డీఎస్సీ ప్రకటించడం జరుగుతుందని. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఏజెన్సీ మండలాల్లో పేరుకుపోయిన అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా తాను అంకుటిత దీక్షతో సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు గిరిజన దళితులపై అఘాయిత్యాలు మరణకాండ వంటివి అధికమైనయని. ఇసుక మట్టి మాఫియాలు మద్యం కల్తీ వంటివి వారి అజెండాలుగా మారాయి అన్నారు. వీటన్నిటిని ఎదుర్కొని తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి వారి ఆగడాలను ఆకృత్యాలను అడ్డుకోవడం జరుగుతుందని తన శాయశక్తుల పార్టీకి సేవలు అందిస్తానని ఆయన సందర్భంగా తెలియజేశారు. అనంతరం నిమ్మలగూడెం గ్రామస్తులకు తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి శిరీష దేవి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీసమన్వయకర్త వంతల రాజేశ్వరి, టిడిపి మాజీ అధ్యక్షులు ఓబిలనేని రామారావు చౌదరి, మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, గద్దం సురేష్ చౌదరి, పొదిలి రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు చౌదరి, పోడియం సావిత్రి, జనసేన నాయకురాలు కవిత, పయ్యావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్స్ కాలనీలో సూర్యదేవుని గ్రామోత్సవం





**రాజమండ్రి, మే 7 (నిఘా న్యూస్):** సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో సమితి ఉపాధ్యక్షులు అక్షింతల రాజా ప్రోద్బలంతో సమితి మహిళా శాఖ అధ్యక్షురాలు సుంకవల్లి లక్ష్మీబాయి నిర్వహణలో గోకవరం గ్రామం డ్రైవర్స్ కాలనీ నందు ఉషా పద్మిని ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ గ్రామోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీ వాసులందరూ ఎంతో శ్రద్ధలతో వారి వారి వీధులను గృహాలను శుభ్రం చేసుకుని చక్కటి ముగ్గులతోనూ మామిడి తోరణాలతోను అలంకరించుకుని ప్రతి ఇంటి వద్దా స్వామివారికి అత్యంత భక్తితో నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా మాట్లాడుతూ గోకవరం గ్రామంలో దాతల ఆర్థిక సహాయంతో సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ స్కంద బాలాజీ సూర్య దేవాలయ ప్రధాన దేవతా మూర్తి అయిన సూర్యనారాయణ స్వామివారిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రజలను సూర్యోపాసనకు దగ్గర చేయాలనే ఆలోచనతో విశేషంగా ప్రతి హిందువు చేత ప్రతిరోజు సూర్య నమస్కారం చేయించడంతో పాటుగా ఆదివారం మధ్య మాంసాలను మాన్పించాలనె ప్రధాన లక్ష్యంతో ఈ గ్రామోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడ మంగతాయారు, అంబటి సూర్యకుమారి,గండ్రెడ్డి సీత, పాలపర్తి సత్యవతి సోమరౌతు నాగమణి, నల్లా లక్ష్మి,సమ్మెట్ల సరస్వతి,చింతల కుమారి,పసుమర్తి కుమారి,రెడ్డి భవాని జక్కా లక్ష్మీ, తేలు సుబ్బలక్ష్మి,భోగం బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం తలదించుకునేలా బాబు మాటలు

- **చంద్రబాబు పేరెత్తడానికే అసహ్యంగా ఉంది**
- **మంత్రి బొత్స సత్యనారాయణ**



**విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్):** చంద్రబాబు మాటలు సభ్య సమాజం తల దించుకునేలా ఉన్నాయని అన్నారు మంత్రి బొత్స సత్యనారాయణ. కూటమికి ప్రజలు ఖచ్చితంగా బుద్ది చెప్తారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ పసుపు కుంకుమ ఇచ్చిందని, దానిని తాము అడ్డుకోలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి దుర్మార్గపు ఆలోచనలను ప్రజలు గమనించాలని కోరారు. టీడీపీ ఆపించిన పథకాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయన్న ఆయన ఎన్నికలు అయిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. బాబు సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు మంత్రి బొత్స. చంద్రబాబుది మనిషి పుట్టుకేనా?ఆయన పేరెత్తడానికే అసహ్యంగా ఉందన్నారు. ఎన్నికల నిబంధనలకు మేము వ్యతిరేకం కాదని తెలిపారు. ఎన్నికల కమిషన్ వాస్తవాలు పరిగనించాలని సూచించారు. సమయానికి ఇన్పుట్ సబ్సిడీ అంధక రైతులు నష్టపోతే బాద్యులు ఎవరని ప్రశ్నించారు. రియింబర్స్మెంట్ అందక విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తితే బాద్యులు ఎవరని నిలదీశారు. వీటన్నింటికి కూటమే బాధ్యత వహించాలని తెలిపారు. పింఛను లబ్దిదారులు వారికి కలుగుతున్న ఇబ్బందుల పట్ల ఓపిక పట్టాలని, 15 రోజుల తరువాత ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. భవిష్యత్తులో హక్కుగా పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యలకు మంత్రి బొత్సనారాయణ కౌంటర్ ఇచ్చారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని విమర్శించారు. రైల్వేజోన్ పై మోదీ అవగాహన లేకుండా మాట్లాడారని మండిపడ్డారు. బీజేపీ, టీడపీ, జనసేన తోడు దొంగలు ఎద్దేవా చేశారు. ఒకరు తానా అంటే ఇంకొకరు తందనా అంటున్నారని సెటైర్లు వేశారు. ప్రధాని మోదీకి స్థానిక సమస్యలు అవసరం లేదని అందుకే స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడకుండా వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇప్పుడు బీజేపీ చేస్తున్న అవినీతి.. దేశ చరిత్రలో ఏ పార్టీ చెయ్యలేదని అన్నారు మంత్రి బొత్స. తన రాజకీయ జీవితంలో బీజేపీ అంత అవినీతి పార్టీని ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. మోదీ ప్రధాని పదవికి విలువ లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అంత దిగజారే ప్రధానిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల మేరకే బిల్లులకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. బీజేపీ ఏపీలో రాదని, బంగాళాఖాతంలో వస్తుందని చురకలంటించారు. కేంద్రంలో తమ పార్టీపై ఆధారపడే ప్రభుత్వం రావాలని అన్నారు.

# బీఆర్ఎస్ కు వలసల టెన్షన్

### ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ లోకి పెరుగుతున్న చేరికలు

**పెబ్బేరు, మే 7 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ కు వలసల టెన్షన్ పట్టుకుంది.వనపర్తి నియోజకవర్గంలో దాదాపు బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది. ముఖ్యంగా మున్సిపాలిటీ పాలకవర్గాలన్నీ కాంగ్రెస్ ఖాతాలో చేరిపోయాయి. మండల, జిల్లా స్థాయిలో లోకల్ బాడీ ప్రజాప్రతినిధులు సైతం కాంగ్రెస్లో చేరడంతో బీఆర్ఎస్ కేడర్ అయోమయంలో పడింది. ఈ ఎఫెక్ట్ పార్లమెంట్ ఎన్నికలపైనే కాకుండా వచ్చే లోకల్బాడీ ఎన్నికల మీద కూడా ప్రభావం




చూపుతుందేమోనని గులాబీ నేతలు ఆందోళన చెందుతుందుతున్నారు. ఒకవైపు గ్రామ, మండల, పట్టణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుండగా, మరోవైపు బీఆర్ఎస్ లో చేరినవారంతా తిరిగి సొంత గూటికి వస్తుండడంతో కొత్త చిక్కులు తెచ్చిపెడ్తోంది. పలుచోట్ల చేరికలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. వనపర్తి నియోజకవర్గంలో ఆయా వివిధ సామాజిక వర్గాల ఓటర్లను ప్రభావితం చేయగలిగే ప్రజా ప్రతినిధులు గుప్పగుంతగా కాంగ్రెస్ లో చేరుతున్నారు.

## ఈటల గెలుపు కోసం కార్పొరేటర్ ప్రచారం



**హబ్సిగూడ, మే 7 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో డివిజన్లోని ఓయు క్యాంప్ లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో 10 సంవత్సరాలుగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని ఈసారి కేంద్రంలో మోడీని మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ ని ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో నరేంద్రుడు మేడ్చల్ లో రాజేంద్రుడు గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన, డివిజన్లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూతు అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



పాలకుర్తి, మే 7 (నిఘా న్యూస్): పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో వేసవి శిక్షణ శిబిరాలు ఈ నెల ఒకటవ తేదీ నుండి 30 వరకు జరగనున్నాయి, జనగాం జిల్లా యువజన క్రీడల అధికారి డివైఎస్ఓ ఆధ్వర్యంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. వాలీబాల్, సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని, నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ కోచ్ రావుల కుమారస్వామి, సాఫ్ట్ బాల్ కోచ్ బాలబోయిన సందీప్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని, ప్రతి ఒక్కరూ సద్వినియోగము చెసికొని భవిష్యత్తులో రాష్ట,జాతీయ స్థాయిలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మా గ్రామానికి అందించిన డివైఎస్ఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, సంతోష్,హరీష్, ఉపేందర్, గణేష్,నరేష్, సాయి పి ఈ టిలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి



**వై రామవరం, మే 7 (నిఘా న్యూస్):** మన్య విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి కార్యక్రమం వై రామవరం మండలంలో జరిగింది. ఈ సందర్భంగా సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు నివాళులర్పించారు. సిపిఎం నాయకులు శాంతిరాజు, రామకృష్ణ మాట్లాడుతూ సీతారామరాజు ఆశయాలు నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. నేటికీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి బిడ్డలకు విద్య వైద్యం వంటి కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో పాలకులు ఉన్నారని అన్నారు. అల్లూరి ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని అన్నారు. పాలకులు తమ వైఖరిని మార్చుకుని సీతారామరాజు ఆశించిన పాలనను అందించాలని అన్నారు. గిరిజన బిడ్డల నడుమ మత విభేదాలను సృష్టించి, మత ప్రాతిపదికపై విభజించే విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. విద్య అవకాశాలను మెరుగుపరచడం ద్వారా మూఢనమ్మకాల నుంచి రక్షించి చైతన్య పరచడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంజనేయులు, దుర్గ, నాగేంద్ర, వెంకన్న, సత్యనారాయణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రచారం



**చింతూరు, మే 7 (నిఘా న్యూస్):** బిజెపి, జనసేన, తెలుగుదేశం కూటమి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. చింతూరు మండలంలోని గౌండ్లకోట, చదలవాడ, చౌలూరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ లను కలిసి అరకు పార్లమెంటరీ పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతను, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల శిరీష ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సవలం వీర్రాజు సురేష్ రెడ్డి కట్టంమృత్తయ్య, మడివి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీజేపీకి తెలుగుదేశం మద్దతు

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**ఖమ్మం, మే 7 (నిఘా న్యూస్):** ఖమ్మం బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్?రావుకి టిటీడీపీ మద్దతు ఇచ్చింది. మంగళవారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీడీపీ ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మద్దతును ప్రకటించారు.ముందుగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ తో పొత్తులో భాగస్వామ్యమై వెళున్న సందర్భంగా తెలంగాణలో కూడా ఎన్డీఏకు తెలుగుదేశంపార్టీ మద్దతిస్తుందని తెలిపారు.తెలంగాణలో టీడీపీ పోటీలో లేనందున ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న తాండ్ర వినోద్?రావుకి అధిష్టానం నిర్ణయం ప్రకారం కార్యకర్తలు ఓటు వేసి పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండబాల కర్నాకర్, మల్లాది హనుమంతరావు,కేతినేని హరీష్, కన్నేటి పృథ్వీ, మల్లెంపాటి అప్పారావు, కాపా కృష్ణ మోహన్, కనుకుంట్ల కుమార్, గుత్తా సీతయ్య, చేకూరి చలపతిరావు, ఆరెం వరలక్ష్మి, చుండూరు రాజేశ్వరి, మేడేపల్లి రాణి, కల్యాణపు లక్ష్మీపతి, బీజేపీ నాయకులు కనగాల వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం

### రాజేంద్రనగర్, మణికొండ, నార్సింగి, బండ్లగూడ, ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం





**రాజేంద్రనగర్, మే 7 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ మండలాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం. రాజేంద్రనగర్, సర్కిల్, గండిపేట్, మండలం,మూడు మున్సిపాలిటిల ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమలమయ్యాయి. మణికొండ మున్సిపల్ అంజలి గార్డెన్ పంచవటి కాలనీలో రోడ్లన్నీ జలమ ఏమయ్యాయి.రోడ్డుకు అడ్డంగా విరిగిన చెట్లను మణికొండ మున్సిపల్ అధికారులు సిబ్బందితో తొలగింపు చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ శంషాబాద్ మున్సిపల్ గండిపేట మండలంలోని మూడు మున్సిపాలిటి ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టారు. నార్సింగి మున్సిపల్ లో హెల్ప్ లైన్ నబర్లు నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం సాయంత్రం నుండి 6.00 గంటల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంధులు తలెత్తిన హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఏరియాల వారీగా వార్డ్ జవాన్లు ఏరియా,వార్డుల వారీగా ఏర్పాటు చేసిన జవాన్ల పేర్లు,వారి నంబర్లు, జనార్ధన్ రెడ్డి-నార్సింగి వార్డులు 8,9,17 - 96034 58256, శ్రీధర్-నార్సింగి వార్డులు 6,7,16,..91-9849 808351,వంశీ -మంచిరేవుల వార్డులు 10,15,18 -91-81790 35438, మహిపాల్ - కోకాపేట్ వార్డులు 3,4,5,14, -91-97054 14716, అహ్మద్ -గండిపేట్ వార్డ్ 11,13, -91-99661 26092, రవి ఖానాపూర్ వార్డ్ 12 -96664 01090, రంజాన్ పాషా -వట్టినాలపల్లి వార్డ్ 1,91-99123 70889 శ్రీనివాస్ గౌలిదొడ్డి వార్డ్,2,91-99120 81989,రాహుల్-83339 55237,ఎక్కడైనా డ్రైనేజ్ సమస్యలు ఉంటే ఈ నంబర్లకు కాల్ చేసి జవాన్ లకు సమాచారం ఇవ్వాలి. నార్సింగి మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు.

# శిష్ఠ కరణాల ఆత్మీయ సమావేశం

### ముఖ్యమంత్రి జగన్ తోనే డిజైన్ విశాఖ సాధ్యం

### వైసిపి విశాఖ ఏం పీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



**విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్):** రాష్ట్రం లో మళ్ళీ వైయస్ఆర్ సిపి ప్రభుత్వం వచ్చి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ద్వారా విజన్ విశాఖ సాధ్యపడుతుంది అని వైసిపి విశాఖ ఏం పీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. సోమవారం మురళినగర్ లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శిష్ఠ కరణ లా ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళు గా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందించారు అని అన్నారు. గతంలో ఎంపి గా ఉత్తరాంధ్ర సమస్యలను ఎన్నో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయటం జరిగిందన్నారు. విశాఖ లోక్ సభ స్థానం నుండి తనను గెలిపించినట్టిలైతే విశాఖను మరింత గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శిష్ఠ కరణ వెల్ఫేర్ అండ్ డెవలోప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కె.అనుష పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కే కే రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు హరిషించే విధంగా జగన్ పరిపాలన కొనసాగించారని అన్నారు. కరోనా కష్ట కాలం లో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసి రాష్ట్రం ను ప్రగతి పథం లో నడిపిస్తుంటే ప్రతిపక్షాలు అక్కసు తో అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. అనూష పట్నాయక్ మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో శిష్ఠ కరణ కులాన్ని బి సి జాబితా లో చేర్చరన్నారు. వై ఎస్ ఆర్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి శిష్ఠ కరణలను ఓబీసి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యం లో శిష్ఠ కరణలు వై ఎస్ కుటుంబం కు సంఘీభావంగా ఉండాలన్నారు. వైసిపి ఎంపి అభ్యర్థి ఝాన్సి లక్ష్మి, ఎంఎల్ఏ అభ్యర్థి కె కె రాజులను అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ డైరక్టర్లు ఊటపల్లి రాధ, చంద్ర మౌళి, అఖిల భారత శిష్ఠ కరణము అధ్యక్షులు కె వేంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి,ఆరికతోట చంద్ర మౌళి, మహిళా విభాగ అధ్యక్షురాలు డబ్బిరు ప్రశాంతి, సుధాకర్ పట్నాయక్ ఇతర నాయకులు జె ఉమా మహేశ్వరరావు, జె గోపి, కే శంకర్ రావు, ఏం శ్రీనివాస్ రావు. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్.గడ్డం రంజిత్ రెడ్డిని ఆశీర్వధిస్తున్న పాస్టర్లు..

### కాంగ్రెస్ కు అండగా మైనారిటీలు

### చేవెళ్ళ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి



**రాజేంద్రనగర్, మే 7 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో హిందు,ముస్లిం, క్రైస్తవులు,కాంగ్రెస్ వైపే ఉన్నారని ఎంపీ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.లౌకిక పార్టీ కాంగ్రెస్ అన్నివర్గాల ప్రజలను ఏకం చేస్తుందని గుర్తు చేశారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం ఆయన, హిందూ క్రైస్తవ, మైనారిటీ నాయకులతో ముఖాముఖిగా సంభాషించారు.కేవలం ఒక మతానికి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా సమానత్వంతో అన్ని వర్గాల వారిని రక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ హ్యాపి కాలనీలో రంగారెడ్డి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ విజయ భూషణం ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాజేంద్రనగర్ డివిజన్ కో,ఆర్డినేటర్ పలుగుచెరువు మహేష్ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగింది. పాస్టర్లు వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. క్రైస్తవ సమాజం కోసం శ్మశానావాటిక కోసం అనువైన ప్రభుత్వ స్థలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఎన్నికల అనంతరం మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జన చైతన్య హౌసింగ్ అసోసియేషన్ సభ్యులతో ఉర్దూ మైనారిటీ వెల్ఫేర్ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖీగా చర్చించారు.కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని డ్రైనేజి వ్యవస్థను పూర్తిగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఫ్రాన్స్ దేశాన్ని సందర్శించి నూతన పద్దతిలో మన హైదరాబాద్ రాష్ట్రాన్ని డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా మార్చుతానని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానాన్ని సభ్యులతో పంచుకున్నారు. రాబోయే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలన్నారు. డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు అనుముల జాన్ పాల్, రగడంపల్లి శ్రవణ్,సమన్వయ కర్త గంగని అరుణ్ కుమార్, మంగళారం శ్రీనివాస్,భరత్ రెడ్డి, సాయి ముదిరాజ్, ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్,మహేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు ఖాలెద్,షఫీ భాయ్, సాజిత్ పటేల్,సజ్జత్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయండి

### కోరుకొండ సభలో జగన్ పిలుపు




**కోరుకొండ, మే 7 (నిఘా న్యూస్):** అందరి ఆశీస్సులతో ఐదేళ్లు వివిధ పథకాలను బటన్ నొక్కి నీరుగా ఇళ్ళకే చేరవేశానని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పథకాలు కొనసాగాలంటే మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. పొరపాటున చంద్రబాబు నాయుడు మాయమాటలు నమ్మి ఓటు వేస్తే పథకాలు ముగించేస్తాడని ఆయన హెచ్చరించారు. మంగళవారం రాజానగరం నియోజకవర్గ కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తో స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా రాజమహేంద్ర వరం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే కొండచిలువ నోట్లో తలపెట్టినట్లేనని,చంద్రముఖిని నిద్రలేపినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. లంచాలు లేకుండా పథకాలను నేరుగా అందించడం ఏప్పుడైనా చూశారా అని ప్రశ్నించగా మీ హయాంలోనే ఇలా జరిగిందంటూ సభలో ప్రజలు ప్రతిస్పందించారు. గోరుముద్ద,అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన,ఫీజు రియంబర్స్మెంట్ పథకాల ద్వారా పేదలు చదువుకోవ డానికి పెద్ద పీఠం వేయడం జరిగిందన్నారు. అక్కా చెల్లెమ్మల కోసం ఆసరా, చేయూత,సున్నావడ్డీ,కాపు నేస్తం, ఈబిసి నేస్తం,31 లక్షల పట్టాలు రిజిస్ట్రేషన్ చేశామని 22 లక్షల నిర్మిస్తున్నామని ఆయన తెలియజేశారు. అవ్వ తాతలకు ఇంటి వద్దకే 3వేల పెన్షన్,ఇంటి వద్దకే పౌర సేవలు, ఇంటి వద్దకే పథకాలు,ఇంటి వద్దకే రేషన్ అందించామని ఆయన చెప్పారు. ఇలాంటివి ఎప్పుడైనా గతంలో జరిగాయా అని ప్రశ్నించి జవాబు రాబట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ కాకుండా జక్కంపూడి కుటుంబం గురించి మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడాలని కోరారు. రాజాను మరోసారి గెలిపించాలని కూటమి ఎత్తుగడలకు మోసపోవద్దని ఆమె కోరారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న హయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.ఈ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎం చేయాలన్నారు.

## వేములవాడలో మోడీ సభను విజయవంతం చేయండి

### మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్



**గంభీరావుపేట, మే 7 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు నర్మాల దేశాయిపేట కొత్తపల్లి శ్రీ గాద గ్రామాలలో బిజెపి నాయకులు మంగళవారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం రోజున వేములవాడ మోదీ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు కృష్ణ కాంతి యాదవ్ మహేష్ యాదవ్ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, నాయకులు పత్తి స్వామి రాజ్ తొట్ల మల్లేష్ యాదవ్ శ్రావణ్ యాదవ్ లక్షింపురం రాజు బిక్షపతి లతో పాటు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి దళిత దొర

### మేకవన్నె పులి అని తీవ్ర ఆరోపణలు

### వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్

**వరంగల్,మే7(నిఘా న్యూస్):** కడియం శ్రీహరి దళిత దొర అని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ తీవ్ర విమర్శలు చేశారు. దళితులను తొక్కి ఎదిగిన వ్యక్తి కడియం శ్రీహరి అని మండిపడ్డారు. కడియం శ్రీహరి మేకవన్నే పులి అని తీవ్ర ఆరోపణలు చేశారు. కడుపులో కత్తి పెట్టుకుని తిరిగే వ్యక్తి అని.. పలువురు దళితులను ఎన్ కౌంటర్ చేసిన చరిత్ర కడియం శ్రీహరిది అని విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరి వైఖరిపై కాంగ్రెస్ పార్టీలో భయం మొదలైందని ఆరోపించారు. వరంగల్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆరూరి రమేష్ మాట్లాడారు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గంలో ఉన్న ఓటర్లకు కాంగ్రెస్ అభ్యర్థిపై సందేహం కలుగుతుందని ఆరూరి రమేష్ సందేహం వ్యక్తం చేశారు. అభ్యర్థి కడియం శ్రీహరా..? లేదంటే కావ్య అనేది అర్థం కావడం లేదన్నారు. కడియం శ్రీహరి అణగదొక్కుతారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సపోర్ట్ చేయడం లేదని గుర్తుచేశారు. వరంగల్‌కు నేను పక్కా లోకల్ అని ఆరూరి రమేష్ వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గుంటూరుకు చెందిన వారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అని తెలిపారు. కడియం శ్రీహరి కులంపై జాతీయ స్థాయి కమిషన్ వేసి నిజానిజాలు వెలికితీస్తామని స్పష్టం చేశారు. దాంతో నిజమైన దళితులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు.

## కాంగ్రెస్ సర్కార్ కూలడం ఖాయం

### ఎంపి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

**నిజామాబాద్,మే7(నిఘా న్యూస్):** త్వరలోనే కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత కాంగ్రెస్ కనుమరగువుతుందని పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల హామలు అమలు చేయని రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని అన్నారు. మోదీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. భారత ముస్లిం లకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇస్తే.. ఏడాదిలో జక్రాన్‌పల్లి ఎయిర్‌ఫోర్టు పూర్తి చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### పద్మారావుతో కలసి తలసాని ప్రచారం

**హైదరాబాద్,మే7(నిఘా న్యూస్):** సికింద్రాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపుతోనే సాధ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఈ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సమస్యల పరిష్కారమేనని అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

## ఐదు నెలల్లోనే.. కాంగ్రెస్ పై పెరిగిన వ్యతిరేకత

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, మే 7 (నిఘా న్యూస్):** అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల, కాల్వశ్రీరాంపూర్ మరియు పెగడపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారన్నారు.గ్యారంటీ ల పేరు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,రైతు సమితి మండలాధ్యక్షులు నిదానాపురం దేవయ్య,మాజీ మార్కెట్ ఛైర్మెన్ కొట్టె రవి,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య, మండల యూత్ అధ్యక్షులు నూనెటి కుమార్,ఎంపీటీసీలు సువర్ణ - చందు, సుంకం నిర్మల - మల్లారెడ్డి,నరెడ్ల సదానందం,మాజీ సర్పంచ్ లు శిలారపు మల్లయ్య, జక్కే రవి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎరాబాటి రవి, సారంగపాణి, కూకట్ల నవీన్, నాయకులు కామిడి వెంకట్ రెడ్డి, భూషి సదాశివ రెడ్డి,పడాల కుమారస్వామి,లెక్కల వేణుగోపాల్ రెడ్డి, జక్కే విష్ణు,ఖదీర్, కనకయ్య, పులి రాంరెడ్డి, వెన్నెల సదానందం, దాసరి రాజయ్య, బర్ల తిరుపతి, రాజనర్సు, రవి,కల్లేపల్లి సాగర్, గడ్డం నవీన్, రాజ్ కుమార్, లోనే రవీందర్, లోనే శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, మధుకర్, రమేష్, ఈర్ల శ్రీనివాస్, బోలవేణి శ్రీనివాస్, గౌతమ్ రాజేశం, మల్యాల రవి, వీరగోని సదయ్య,జంగ శ్రీనివాస్ రెడ్డి, సుకేందర్ రెడ్డి, గోలి సత్యనారాయణ రెడ్డి, ఒజ్జ మల్లయ్య, నక్క స్వామి, పోలవేణి శ్రీనివాస్, పత్తి వెంకన్న, సదారెడ్డిఏడెల్లి శంకర్, సదయ్య, సుంకం సత్యనారాయణ రెడ్డి, మేకల సాయిలు ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## హామీల సంగతేమిటని...

# కాంగ్రెస్‌ను నిలదీయండి : నామా

కొత్తగూడెం, మే 7(నిఘా న్యూస్): కేంద్రంతో పోరాడి వత్తిడి తెచ్చి సింగరేణి సంస్థను, కార్మికుల భవిష్యత్ ను కాపాడుకున్నా మని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం రుద్రంపూర్ 5 ఇ%శీ%క్లైన్ తో పాటు సింగరేణి ప్రధాన కార్యాలయం తదితర ప్రాంతాల్లో నామ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి కార్మికులను వ్యక్యిగతంగా కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి,తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రెండు సార్లు గెలిపించి, పార్లమెంట్ కు పంపితే ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. భద్రాచలం -కొవ్వూరు రైల్వే లైన్ కోసం కేంద్రానికి 120 లేఖలు రాసిన చరిత్ర తనది అన్నారు. ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ వారిని హామీలు సంగతేమిటని నిలదీయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్ మళ్ళీ ఇప్పుడు లేనిపోని భ్రమలు కల్పించి,ఓట్లు కొల్లగొట్టాలని చూస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, జాగ్రత్తగా ఆలోచించి ఓటు అనే వజ్రాయుదాన్ని వాడాలని కోరారు. పక్కా లోకల్ వ్యక్తినైన తనను ఎన్నుకుంటే ఏ సమయంలో ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని, అండగా ఉంటానని నామ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు సీతామహాలక్ష్మీ, వనమా రాఘవ, ఉప్పల వెంకట రమణ, స్థానిక పార్టీ నేతలు, సింగరేణి కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.కొత్తగూడెం మండలం హేమచంద్రాపురంలో నామ సమక్షంలో మంగళవారం కొంపెల్లి వెంకన్న, తరాల దాము యాదవ్, ఇందారపు రమేష్, నాగనబోయిన లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్,సీపీఐ పార్టీలకు చెందిన వందమంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, ఉప్పల వెంకట రమణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, ఎంపీపీ బాదావత్ శాంతి, తోగరు రాజశేఖర్, తేరాల వీరభద్రం,ఎస్.కె అన్వర్ పాషా, యాకూబ్, వేల్పుల దామోదర్, నవతన్, అనుదీప్, మోరే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు

- శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్

రాజేంద్రనగర్, మే 7(నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వివిధ రకాలుగా తప్పుడు విడియోలను క్రియేట్ చేసి సోషల్ మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న శ్రీధర్ రెడ్డి, 98662 93519, శ్రీనివాస్ రెడ్డి,99596 04699,లపై తక్షణమే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన,శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,పార్టీ నేతలు. ఈ మేరకు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి నిర్ణించుకోలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్ట పరమైన చర్యలకు అర్హు లవుతారని అన్నారు.

## ఉత్సవ విగ్రహాలుగా కులాల కార్పొరేషన్లు

**సామాజిక వర్గాలను జగన్ అవమానించారన్న గంటా**



విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్): వైసీపీ ప్రభుత్వం హయాంలో కులాల కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి అవమానించారని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. సరైన కార్యాలయాలు, కనీస నిధులు లేక ఈ అయిదేళ్ల కాలంలో ఏ సామాజిక వర్గానికి న్యాయం చేయలేదని విమర్శించారు. మధురవాడ లోని వి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ కీలకమైన మధురవాడ ప్రాంతంలో బలమైన నగరాల సామాజిక వర్గం నుంచి గతంలో చట్ట సభకు ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నగరాలకు కళ్యాణ మండపం నిర్మిస్తామని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అభివృద్ధి అనే మాటను ప్రజలు మర్చిపోయారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేస్తామన్నారు. విశాఖ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ తమ చెప్పు చేతల్లో ఉంటూ ప్రజలు బానిసలుగా బతకాలని వైసీపీ కోరుకుంటోందని ధ్వజమెత్తారు. అయిదేళ్లలో యువతకు సరైన ఉపాధి చూపించలేని ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదన్నారు. ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే వైసీపీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, జనసేన నాయకుడు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

- రైతులు అధైర్య పడవద్దు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- లక్షా 41 వేల 390 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 20 వేల 761 మంది రైతుల ఖాతాలో 200 కోట్ల చెల్లింపులు జమ



సిరిసిల్ల, మే 7(నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈదురు గాలులతో తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై కొనుగోలు చేయడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 20 వేల 761 మంది రైతుల నుంచి 1 లక్షా 41 వేల 390 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేసి వారికి 200 కోట్ల పైగా చెల్లింపులు బ్యాంకు ఖాతాలో జమ చేశామని అన్నారు. ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వానికి నివేదించి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అల్లూరికి ఘన నివాళులు



అరకువ్యాలీ, మే 7 (నిఘా న్యూస్): అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చే చేసిన ఎం వీవి ప్రసాద్ రవి మాట్లాడుతూ అస్తమించని బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన అల్లూరి పోరాట స్ఫూర్తిని యువత పునికి పుచ్చుకోవాలని రాజేద్రపాలెం, మంప,కృష్ణ దేవి,పేట పార్కులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తామన్నారు.

## భద్రాచలంలో శ్రీ రాముడు... ఖమ్మంలో రఘురాముడు

# సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి





- ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి
- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ రోడ్డు షో
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

ఖమ్మం, మే 7 (నిఘా న్యూస్): అమ్మా,అక్క, బాబూ,తాతా చెల్లి,తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ గుర్తుందా అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ గుర్తుంది కదా.మే 13 ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి.ఓటు వేయడం మన బాధ్యత మన హక్కు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

### ఎనీ టైం... ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి

ఎనీ టైం ఎనీ సెంటర్ సింగిల్ హ్యాండ్ రఘురాముడు ఖమ్మం ఖమ్మం ఖమ్మం కమాన్ అంటూ సినీ హీరో వెంకీ మామ నగరంలో సందడి చేశారు. మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగిన రోడ్ షో లో ఖమ్మం ప్రజానీకం వెంకటేష్ ను చూసేందుకు ఉత్సుకత చూపారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్‌కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.

## దళితులను అణచివేసిన ద్రోహి కడియం

**వరంగల్ స్వతంత్ర ఎంపి అభ్యర్థి మంద నరేష్**




పాలకుర్తి, మే 7 (నిఘా న్యూస్): వరంగల్ లోక్ సభకు పోటీచేస్తున్న ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గ దళిత ద్రోహుల అభ్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లకు ఓట్లు వేయొద్దని వరంగల్ లోక్ సభ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తండ్రి శ్రీహరి పచ్చి దళిత ద్రోహి అని సమాజం గుర్తించిందన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్క దళిత నాయకుణ్ణి ఎదుగనీయకుండా అణగదొక్కాడని విమర్శించారు. ఆయన వారసత్వాన్ని పుణికిపుచుకున్న కావ్య దళిత ద్రోహి అన్నారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తానన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దళితులకు ఇచ్చిన మాటతప్పి ఆయన, ఆయన పార్టీ దళిత ద్రోహిగా నిలిచిందాన్నారు. మనుధర్మంతో హిందుత్వ పార్టీ, బీజేపీకి ఓటేస్తే దళితుల రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం పొంచిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతంత్ర వరంగల్ పార్లమెంట్ చరిత్రలో ఎన్నికైన ఎం పీలు దళిత వర్గాలకు ఏమాత్రం అభివృద్ధి, సామాజిక న్యాయం సమకూర్చలేదని విమర్శించారు. కేయూలో రీసెర్చ్ స్కాలర్గా, దళిత ఉద్యమ, సామాజిక ఉద్యమ కారుడినైనా నేను ఈ లోక్ సభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తన గుర్తు కూలర్ పై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ పరిధిలో విద్యా వైద్య పై ప్రత్యేక దృష్టి పెడతానని దళిత, బహుజనుల హక్కుల, సమగ్రాభివృద్ధి సాధనకు కృషి చేస్తానని బలంగా హామీ ఇచ్చారు.

## వైసిపి ప్రభుత్వం వచ్చిన వారంలో...

# ఆగిన పథకాల డబ్బు జమ చేస్తాం

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో సర్వహక్కులు పొందుతారు
- ల్యాండ్ టైటిలింగ్ అర్థం కాని మూర్ఖులు దుష్ప్రచారం చేస్తున్నారు
- ఇచ్ఛాపురం ప్రచార సభలో ముఖ్యమంత్రి జగన్



విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్): గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాలు అందిస్తుంటే ఆఖరి నెలలో తనను కట్టేడి చేసేందుకు ప్రయత్నిస్తే మాత్రం అక్కచెల్లెమ్మల కుటుంబాలు ఊరుకుంటారా, ఓటు అనే అస్త్రంతో గట్టిగా బుద్ధి చెబుతారని వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. మేమంతా సిద్ధం పేరుతో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలు మంగళవారం రాజానగరం, ఇచ్ఛాపురం, విశాఖపట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ ఐదేళ్ల సంక్షేమ పాలన చూసిన ప్రజానీకం తిరిగి తన విజయాన్ని కోరుతున్నారన్నారు. జూన్ 4న మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వం అని అన్నారు. వచ్చిన వారం రోజుల్లోనే మరో సారి బటన్ని నొక్కి నిలిపిన పథకాలను క్లియర్ చేస్తానన్నారు. తాను తిరిగి అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న పథకాల మొత్తాన్ని తిరిగి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అవ్వాతాతలకి ఇంటికి వచ్చే పింఛన్ రాకుండా చేసి వృద్ధులను ఇబ్బందులు పెడుతుండటం ఏమాత్రం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఏ నెల ఏ పథకం ఇస్తారో తెలియజేస్తూ ప్రతి ఇంటికి క్యాలెండర్ పంపించి తెలియజేసిన ప్రభుత్వం తనదేనన్నారు. ల్యాండ్ టైటిలింగ్‌ను విమర్శించేది మూర్ఖులే, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అర్థంకాని మూర్ఖులు అసత్యాలతో రైతులు, భూయజమానులను గందరగోళంలో పడేలా వ్యాఖ్యలు చేస్తున్నారని సిఎం చంద్రబాబు విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై మరో దుష్ప్రచారాన్ని చంద్రబాబు చేస్తుండటం దుర్మార్గ పూరితమన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికీ కాల్స్ కూడా చేసి అబద్ధాలను ప్రచారం చేశారన్నారు. ఇంత దుర్మార్గపు ప్రచారాలు చేసేవారి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కి అర్థం తెలుసాఅని ప్రశ్నించారు. భూ యాజమానులకు టైటిల్ ఉండేలా ఒక చట్టం తీసుకురావటమే దీని ఉద్దేశ్యమన్నారు. భూమి అమ్మాలన్న, కొనాలన్న తెలియని భయంతో వెనకడుగు వేస్తున్నారన్నారు. సర్వేలు లేకపోవటం వల్ల వివాదాలతో కోర్టులు చుట్టూ తిరుగుతున్నారన్నారు. వీరికి మనశ్శాంతిని ఇచ్చి, ప్రతి ఒక్కరూ తమ భూములపై సంపూర్ణ హక్కులు ఉండేలా ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వటమే ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లక్ష్యమని వివరించారు.

## భక్తి బ్రతుకును భగవన్మయం చేస్తుంది

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**



నంద్యాల, మే 7 (నిఘా న్యూస్): భగవంతుని యందు అచంచలంగా నిలిచిన పరమోత్కృష్టమైన ప్రేమయే భక్తి అని, భక్తి బ్రతుకును భగవన్మయం చేస్తుందని, అప్పుడు భక్తుడు భగవంతుడు వేరు కాదని ఒకడే నని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కొనిదెల గ్రామంలో వెలసిన శివాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, రోజు స్థానిక భజన మండలిచే భజనలు శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. తదనంతరం భగవద్గీత ప్రచారకులు వీరం నాగేశ్వర రెడ్డి మొదటి రోజు ధార్మిక ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, ఎం. చిట్టెన్న, మిద్దె బాలీశ్వరుడు, డి రాజు, బండి మద్దిలేటి, మధుసూదన్, శ్రీను, చల్లా నాగిరెడ్డి, టి వెంకటేశ్వర్లు, చిన్న రాముడు, లక్ష్మన్న, శ్రీరాములు, లక్ష్మీదేవి, బత్తుల ఎల్లమ్మ, సరోజమ్మ, మల్లమ్మ, జ్యోతి, ధర్మ ప్రచారకులు చదుర్ల వెంకటరమణ, చెంచు రామ్మోహన్ రావు, బన్నూరు రామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న... తాండూరుకు ప్రియాంక రాక

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి**



తాండూరు, మే 7 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ ఈనెల 11న తాండూరు పట్టణ కేంద్రానికి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బి. రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన, ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని విలేమున్ పాఠశాల ఆవరణలో జన జాతర సభను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ జన జాతర సభకు ముఖ్యఅతిథిగా ప్రియాంక గాంధీ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు లక్ష మందికి పైగా ప్రజలు హాజరు అయ్యేవిధంగా కృషి చేస్తున్నామన్నారు.

## బెదిరించి కబ్జా చేశారు... దిక్కున చోట చెప్పుకో మంటున్నారు

**కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**



ఘట్‌కేసర్, ఏప్రిల్ 7(నిఘా న్యూస్): బెదిరింపులకు పాల్పడి తమ ప్లాట్ కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఘట్ కేసర్ కు చెందిన జే హరికృష్ణ, సజ్జన్ లు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు.ఘట్ కేసర్ పట్టణం లోని తమ కుటుంబానికి చెందిన సర్వే నెంబర్లు 597,598,599ల లోని ఫ్లాట్ నెంబర్లు 1బి, 1సీ లలో 540 గజాల స్థలం ఉన్నట్లు పేర్కొన్నారు. ఘట్ కేసర్ పట్టణానికి చెందిన మేకల దాసు, అతని కుమారుడు సాయి తమని బెదిరించి కబ్జా చేశారని పేర్కొన్నారు. కబ్జా చేసిన ప్లాట్‌లో ఇటీవల ఇంటి నిర్మాణాలు చేపట్టగా తాము అడ్డుకునేందుకు యత్నించగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో ఆరోపించారు.ఈ విషయమై స్థానిక మున్సిపల్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేయగా కొద్ది రోజులు నిలిపి వేసి మళ్లి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. తమ ప్లాట్ కబ్జాపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు యిచ్చిన ఫిర్యాదులో కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com